ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వార్తలు
ఆదివారం 30 మార్చి 2025 | 7



ఉగాది.. ఈ ఏడాది!

అమలాపురం రూరల్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): సుఖదుఃఖాల కలయికే జీవితం...మంచి చెడుల కలయికే ఓ కొత్త సంవత్సరం. కొత్త సంవత్సరంలో కొంగొత్త ఆశలతో అడుగిడాలని అందరి ఆకాంక్ష. విశ్వావసు నామ సంవత్సరంలో కొన్ని రంగాల్లో మంచి జరిగితే.. మరికొన్ని రంగాలకు చెడు జరుగుతుందని పంచాంగకర్తలు చెబుతున్నారు. సర్వేజనా సుఖినోభవంతు అని పలికే పంచాంగకర్తలు గ్రహ స్థితులను లెక్కలు కట్టి కొవిడ్ తరహాలో ఈ ఏడాది ఏదైనా విపత్తు వచ్చే అవకాశం ఉందంటున్నారు. షష్టగ్రహ కూటమి, కాలసర్పయోగం, పంచగ్రహ కూటమితోపాటు గురుడు ఏడాదికి ఓ రాశి చొప్పున మారాల్సి ఉండగా విశ్వావసు నామ సంవత్సరంలో మూడు రాశుల్లో సంచారం చేయడం వల్లే ఈ తరహా పరిస్థితులు తప్పవంటున్నారు. మీన రాశిలో షష్టగ్రహ కూటమిలో భాగంగా సూర్యుడు, చంద్రుడు, బుధుడు, శుక్రుడు, శని, రాహువు సంయోగం చెందడం వల్ల ఆ ప్రభావం ద్వాదశ రాశుల వారిపై మూడు నెలలు ప్రభావం చూపుతుంది. దానికితోడు జులై 27 వరకు కాలసర్ప యోగం ఏర్పడడంతోపాటు మార్చి 31 నుంచి ఏప్రిల్ 13 వరకు పంచగ్రహ కూటమి వల్ల మండే ఎండలు, వేసవి తీవ్రత, అకాల మరణాలు తప్పవంటున్నారు. అనారోగ్యాలు, యుద్ధభూమి ఆందోళనకర పరిస్థితులు ఉంటాయంటున్నారు. అదేవిధంగా పలు రంగాల్లో ఎంతో అభివృద్ధి జరుగుతుందని వివరిస్తున్నారు.

చల్లంగచూడు.. నూకాంబికా!

చింతలూరు ఈ పేరు సుపరిచితమే.. గోదావరి జిల్లాల్లో ఇక్కడ వెలసిన అమ్మవారు సుపరిచితమే.. చింతలూరు నూకాంబికగా భక్తజనం కొలుస్తారు.. అమ్మవారి జాతర ఉత్సవాలు శుక్రవారం అర్ధరాత్రి నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి.. చల్లంగ చూసే దేవతగా భక్తజనం అమ్మవారిని చూస్తారు.. పిల్లలపై అమ్మవారు రాకుండా ఉండాలంటే ఇక్కడ కాగడాలు వేయించాలనేది భక్తుల నమ్మకం.. ప్రతి ఏడాది ఉగాది ముందు రోజు నుంచి ఉత్సవాలు ఆరంభమవుతాయి. నెలరోజులపాటు నిరాటంకంగా జరుగుతాయి.. శనివారం లక్షలాదిగా భక్తజనం హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. - ఆలమూరు





రానున్నది.. జనపూజ్యమే!

(కాకినాడ/అమలాపురం/రాజమహేంద్రవరం - ఆంధ్రజ్యోతి)

ఇక నుంచి ఉగాది ఉషస్సులే..

కూటమిపై జనం విశ్వాసం ఉంచారు.. చంద్రబాబును సీఎంను చూస్తే ఏపీ దిశ.. దిశ మారుతుందని నమ్మారు.. సూపర్ 6 హామీలను చూసి మురిసిపోయారు.. ఇంకేంటి గత సార్వత్రిక ఎన్నికల్లో కనీవినీ ఎరుగని విజయాన్నదించారు.. రాష్ట్రవ్యాప్తంగా 175 స్థానాలు ఉంటే 164 స్థానాల్లో కూటమిని గెలిపించారు.. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అయితే క్లీన్‌స్వీప్ చేశారు.. మరి ఆ విశ్వాసాన్ని కూటమి నిలబెట్టుకుంటుందా అంటే.. జనం ఓటేసి విశ్వాసాన్ని చూపితే.. చంద్రబాబు ప్రభుత్వం కూడా విశ్వావసు నామ సంవత్సరంలో సూపర్ 6 హామీల అమలుపై దృష్టిపెట్టింది.. మరో రెండు నెలల్లోనే తల్లికి వందనం.. అన్నదాతా సుఖీభవ తదితర సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయనుంది..

బాబు సూపర్ 6

ఉందిలే మంచీ కాలం ముందు ముందునా.. అందరూ సుఖపడాలి.. ఈ రాష్ట్రమునందునా.. అన్నట్టుగానే.. ఆ మంచి కాలం రానుంది. తెలుగు సంవత్సరాది ఉగాది వేళ.. కోటి ఉషస్సుల కొత్త కాంతిలో సామాన్యుల జీవితాలు కొత్త వెలుగును సంతరించుకోనున్నాయి. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం తీసుకొనున్న పథకాలు ప్రజలకు భరోసాగా నిలవనున్నాయి. సర్కారు చేపడుతున్న ఈ బృహత్తర కార్యక్రమాలతో సామాన్యుడి బతుకు చిత్రం మారనుంది. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఇప్పటికే కొత్త పింఛన్లు, సదరం సర్టిఫికెట్ల జారీ, కొత్త రేషన్ కార్డుల సమాచారం, ఇళ్ల స్థలాలు, ఇళ్ల మంజూరు ప్రక్రియ, బీసీ రుణాలు, మహిళలకు కుట్టుమెషీన్లు, మే నెలలో తల్లికి వందనం, జూన్‌లో అన్నదాతా సుఖీభవ వంటి పథకాలను ప్రజలకు అందించనుంది.

అన్నదాతా సుఖీభవ..



కూటమి ప్రభుత్వం రైతుల్లో భరోసా నింపే అనేక కార్యక్రమాలు చేపడుతోంది. త్వరలోనే అన్నదాతా సుఖీభవ పథకానికి శ్రీకారం చుట్టనుంది. రైతన్నలకు అండగా నిలిచేలా పెట్టుబడి సాయం రూ.20 వేలు అందించనుంది. రానున్న మే, జూన్ నెలల్లో అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగా కోనసీమ జిల్లాలో ఉన్న పీఎం కిసాన్ పథకం కింద 1.12 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూర్చనున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో లబ్ధిదారుల సంఖ్య దాదాపు 1.20 లక్షలకు చేరుకోనుంది. కాకినాడ జిల్లాలోనూ ఇదే పరిస్థితి ఉంది.



తల్లికి వందన..మే



మే నెలలో తల్లికి వందనం పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఈ పథకాన్ని సీఎం నారా చంద్రబాబు ఎన్నికల హామీగా ఇచ్చారు. ఈ పథకంలో ఒకొక్క విద్యార్థికి రూ.15 వేలు చొప్పున ఎంత మంది ఉంటే అంత మందికి అందించనున్నారు. కాకినాడ జిల్లాలో ఒకటి నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులు 3,10,003 లక్షల మంది ఉండగా 1,87,671 మంది తల్లులు ఉన్నారు. కోనసీమ జిల్లాలో 2.25 లక్షల మంది, తూర్పుగోదావరి జిల్లాలో 2.48 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది.

మహిళలకు కుట్టు మెషీన్లు..

మహిళల ఆర్థికాభివృద్ధికి ఉచిత కుట్టు శిక్షణ ఇచ్చి వారికి మెషీన్లు పంపిణీ చేసేందుకు కూడా ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరిస్తోంది. 18 నుంచి 50 ఏళ్ల వయసు కలిగిన మహిళలు అర్హులు. నియోజకవర్గానికి మూడు వేల మెషీన్లు అంద నున్నాయి. 45, 60, 90 రోజుల శిక్షణ పూర్తయిన అనంతరం వీటిని లబ్ధిదారులకు అందజేస్తారు. ఒక్క తూర్పు గోదావరి జిల్లాలోనే 3243 మంది మహిళలకు లబ్ధి చేకూరనుంది.

ఆనందమనిపింఛెన్..



దివ్యాంగులకు కొత్త పింఛన్లు అందించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.జిల్లా ఆసుపత్రుల్లో దివ్యాంగులకు వైద్యపరీక్షలు నిర్వహించి సదరం సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారు. నెలలో మొదటి మంగళవారం జిల్లాలోని ఏరియా ఆసుపత్రిలో దివ్యాంగులకు పరీక్షలు నిర్వహించి సదరం సర్టిఫికెట్లు అందజేసి లబ్ధిదారులను ప్రభుత్వం ఎంపిక చేయనుంది. ఎమ్మెల్సీ కోడ్ కారణంగా నిలిచిపోయిన స్పౌజ్ పెన్షన్లను ఏప్రిల్ నెల నుంచి పంపిణీ చేయడానికి నిర్ణయించారు. ఇప్పటికే జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్ర త పింఛన్లు ఒక్కొక్కరికీ రూ.4 వేలు చొప్పున పంపిణీ చేస్తున్నారు.కాకినాడ జిల్లాలో 2,71,039 మంది పింఛనుదారులకు రూ.116.89 కోట్లు,తూర్పుగోదావరి జిల్లాలో మొత్తం 2,35,076 మంది లబ్ధిదారులకు రూ.102.28 కోట్లు, కోన సీమ జిల్లాలో 2,35,887 మంది లబ్ధిదారులకు రూ.100.90 కోట్లు ప్రతి నెలా పంపిణీ చేస్తున్నారు.వీటితో పాటు మే నెలలో కొత్తగా పెన్షన్లు విడుదల చేయనున్నారు.

'గృహ'త్తర పథకం..

పేదింటి కల తీరుస్తున్నారు. సొంత స్థలం ఉన్న లబ్ధిదారులకు పీఎం ఆవాస్‌యోజన, అర్బన్ పథకాల కింద రుణాలు మంజూరు చేస్తున్నారు. ఒక్క కోనసీమ జిల్లాలోనే ఇప్పటివరకు స్థలం ఉండి ఇళ్ల నిర్మించుకునే అర్హులను 12,213 మందిగా గుర్తించారు. వీరిలో అముడా, రుడా పరిధిలో 11,134 మంది అర్బన్ పరిధిలో 484 మంది, గ్రామాల్లో 595 మందిని అర్హులుగా గుర్తించారు. కాకినాడ జిల్లాలో సొంత స్థలాలు ఉండి ఇళ్ల కోసం 19500 మంది దరఖాస్తు చేసుకున్నారు. 1800 మంది వివిధ మునిసిపాలిటీల పరిధిలో దరఖాస్తు చేశారు. కాకినాడ నగరంలో 945 ఉన్నారు. తూర్పుగోదావరి జిల్లాలోనూ 15 వేల వరకూ దరఖాస్తులు అందినట్టు సమాచారం. అర్బన్ పరిధిలో గృహనిర్మాణ లబ్ధిదారులకు రూ.2.50 లక్షలు, గ్రామీణ లబ్ధిదారులకురూ.1.80 లక్షలు రుణాలుగా అందజేస్తారు. ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు అదనంగా రూ.50 వేలు, ఎస్టీ లబ్ధిదారులకు అదనంగా రూ.75 వేలు అదనపు సాయం అందిస్తుంది.

అభివృద్ధి.. డ్వాక్రా

ఒకప్పుడు చంద్రబాబు ప్రభుత్వంలోనే ఊపిరి పోసుకున్న డ్వాక్రా సంఘాలు ఇప్పుడు ప్రగతి పథంలో పయనిస్తున్నాయి. డ్వాక్రా మహిళల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఒక్క తూర్పుగోదావరి జిల్లాలోనే 18 వేల మంది ఎన్యూమరేటర్లకు శిక్షణ ఇస్తున్నారు. వీళ్లకు ఒక యాప్‌ని ఇస్తారు. దానిలో డ్వాక్రా సంఘంలోని మహిళల పూర్తి వివరాలను నమోదు చేస్తారు. డ్వాక్రా రు ణాలు సక్రమంగా సద్వినియోగం చేసుకునే దిశగా ప్రోత్సహించి జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తారు. జిల్లాలోని 3200 మహిళా సంఘాల్లోని 3.10 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది.



రుణాల జాతర..

రుణాల జాతర మొదలైంది. ఈ నెల 11న కూటమి ప్రభుత్వం దరఖాస్తు చేసుకోవాలని ప్రకటించింది. ఈనెల 25తో గడువు ముగిసింది. 21 నుంచి 60 ఏళ్ల మధ్య వయసున్న వారు అర్హులు. బీసీ ఉపకులాలు, ఈడబ్ల్యూఎస్, ఈబీసీ, కాపు కులాలు స్వశక్తితో ఆర్థికంగా బలపడేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఒక్క కోనసీమ జిల్లాలోనే 1,275 యూనిట్ల ఏర్పాటుకు బీసీ కార్పొరేషన్ ద్వారా రూ.12. 26 కోట్లు సబ్సిడీతోపాటు రూ.12.26 కోట్లు రుణంగా అందిస్తారు. మిగిలిన కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల్లోనూ పరిస్థితి ఇలాగే ఉంది.

పది మందికి రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారాలు

నేడు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రదానం

అమలాపురం, మార్చి29(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారాలను ప్రకటించింది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన వివిధ రంగాల్లో పేరొందిన పది మందికి 2025 ఉగాది పురస్కారాలను ప్రకటించింది. ఆదివారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే ఉగాది వేడుకల్లో ఈ పురస్కారాలను అవార్డు గ్రహీతలకు అందజేయనున్నారు. దీనిలో భాగంగా యూత్ అడ్వాన్స్‌మెంట్ టూరిజం అండ్ కల్చరల్ డిపార్టుమెంట్ అవార్డుకు ఎంపికైన వారి పేర్లతో జాబితాలను విడుదల చేసింది. కళారత్న (హంస) అవార్డుకు మామిడికుదురు నుంచి బోయి హైమావతి ఎంపికకాగా, రామచంద్రపురం నుంచి గొర్రెల రాము, కత్తిమండ ప్రతాప్, యానాం నుంచి దాట్ల దేవదానం రాజు ఎంపికయ్యారు. ఉగాది అవార్డులకు అమలాపురం పట్టణానికి చెందిన ప్రముఖ సైన్స్ పరిషత్ అధ్యక్షుడు సీవీ సర్వేశ్వరశర్మ, ప్రముఖ తెలుగు అధ్యాపకుడు పి. సత్యనారాయణరెడ్డి(పైడిపాల), కొత్తపేట మండలం మోడేకుర్రుకు చెందిన కందుకూరి రామకృష్ణ సూర్యనారాయణ, గరగల నృత్య ప్రదర్శనకు చెందిన పి.నాగబాబు, పలివెలకు చెందిన కేవైవీ ప్రసాద్‌లకు పురస్కారాలు లభించాయి. అలాగే రావులపాలేనికి చెందిన పెదసంగటి సీతారామ్మూర్తిశర్మ అవధాని, అమలాపురం పట్టణానికి చెందిన ప్రముఖ కవి ఎస్ఆర్ఎస్ కొల్లూరిలు ఈ పురస్కారాలకు ఎంపికయ్యారు. వీరికి ప్రభుత్వ పరంగా నగదు బహుమతితోపాటు మెమెంటో, ప్రశంసా పత్రం, శాలువాతో వీరికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పురస్కార ప్రదానం చేయనున్నారు. కాగా విశ్వావసు నామ ఉగాది సంవత్సర వేడుకలకు ఆదివారం కోనసీమ జిల్లా ప్రజలు స్వాగతం పలకనున్నారు. ఉదయం 9 గంటలకు విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను కలెక్టరేట్‌లోని గోదావరి భవన్‌లో జిల్లా అధికార యంత్రాంగం నిర్వహించనుంది. వేద పఠనం, పంచాంగ శ్రవణం, కవిసమ్మేళనాలు నిర్వహించనున్నారు. ఇందుకోసం ఏర్పాట్లను అధికారులు పూర్తిచేశారు.

జల్లెడ పట్టి.. జాడ కనిపెట్టి!

- పిల్లల కోసం లంకల్లో గాలించిన పోలీసులు
- ఆరుగురి విద్యార్థుల అదృశ్యం కేసును 24 గంటల్లోనే ఛేదించిన పోలీసులు
- ఎస్పీ అభినందనలు

9

పార్టీ పండుగ



తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఆ పార్టీ శ్రేణులు జిల్లాలో ఘనంగా జరుపుకున్నారు. పార్టీ వ్యవస్థాకుడు ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. చిత్రం.. అమలాపురం పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీలోని పార్టీ కార్యాలయం వద్ద టీడీపీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, పార్టీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంతలక్ష్మి తదితరులు...

10



ప్రోసెసింగ్ యూనిట్ ఏర్పాటు వివరాలను చెబుతున్న కలెక్టర్

జిల్లాలో కోకో ఉత్పత్తుల ప్రోసెసింగ్ యూనిట్ ఏర్పాటు : కలెక్టర్

అమలాపురం,మార్చి29(ఆంధ్రజ్యోతి): జిల్లాలో 2400 ఎకరాల్లో సాగవుతున్న కోకో పంట ఉత్పత్తులకు ఒకేచోట ప్రోసెసింగ్ యూనిట్ నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ తెలిపారు. కలెక్టరేట్‌లో శనివారం జిల్లాస్థాయి కోకో కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రోసెసింగ్ యూనిట్ల నిర్వహణ తీరుపై సరైన అవగాహనలేక గిట్టుబాటు ధరలు పొందలేకపోతున్నారన్నారు. రైతులందరికోసం ఒకేచోట ప్రోసెసింగ్ యూనిట్ నెలకొల్పి కాయ రూపంలో గిట్టుబాటు ధర కల్పించేవిధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే రైతులు కోకో కాయలను ప్రోసెసింగ్ యూనిట్‌కు తరలించి గుజ్జును విక్రయించుకునే అవకాశం కల్పించేలా కమిటీ చర్యలు తీసుకుంటుందన్నారు. యూనిట్ ఏర్పాటుకు ఉద్యాన విశ్వవిద్యాలయ సాంకేతిక సహకారం కోరాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. గుజ్జు నుంచి నాణ్యతా ప్రమాణాలతో ప్రోసెసింగ్ చేస్తూ గిట్టుబాటు ధర పొందేందుకు స్టాండర్డ్ ఆపరేషన్ ప్రోసీజర్ అనుసరించాలన్నారు. కాయ నుంచి గింజల వరకు ప్రోసెసింగ్ విధానాలపై రమ్య ఫుడ్స్ ప్రతినిధులు కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు. జిల్లా ఉద్యాన అధికారి బీవీ రమణ, కృషీవల ప్రతినిధి అడ్డాల గోపాలకృష్ణ, రమ్య ఫుడ్స్ ప్రతినిధులు సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, అభ్యుదయ రైతు గుత్తుల సూర్యప్రకాష్, ఉద్యాన అధికారి దిలీప్ పాల్గొన్నారు.

నదీగర్భాన్ని గుల్లచేస్తున్నారు!

- అనుమతులు అక్కడ.. తవ్వకాలు ఎక్కడో
- గడువు ముగుస్తున్నా అనుమతులు పత్రాలేవి?
- మట్టి తవ్వకాలను పరిశీలించిన మైన్స్ అధికారులు
- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు





మానేపల్లి గ్రామ పరిధిలో కందాలపాలెం వద్ద నదీతీరంలో తవ్వకాలు జరిపిన ప్రదేశం.. మానేపల్లిలో తువ్వ మట్టి ర్యాంపును పరిశీలించడానికి ట్రాక్టర్‌పై వెళుతున్న మైన్స్, హెడ్‌వర్క్స్ అధికారులు

పి.గన్నవరం,మార్చి29(ఆంధ్రజ్యోతి): అనుమతుల ముసుగులో నదీగర్భాన్ని కొందరు గుల్ల చేస్తున్నారు. అనుమతులు ఇచ్చింది ఒక చోట అయితే తవ్వకాలు మాత్రం మరోచోట జరుపుతున్నారు. ఇంత జరుగుతున్నా పర్యవేక్షించాల్సిన రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారు. పి.గన్నవరం మండలం మానేపల్లి శివారు శివాయిలంకలో హైవే పనుల నిమిత్తం అర హెక్టారు ప్రైవేటు భూమిలో మట్టి తవ్వకాలు జరుపుకునేందుకు మైన్స్ అధికారులు ప్రైవేటు వ్యక్తులకు అనుమతులు ఇచ్చినట్టు అధికారులు చెబుతున్నారు. అయితే శివాయిలంక ప్రాంతంలో మట్టి తవ్వకాలు జరపవల్సి ఉండగా కందాలపాలెం నదీతీర ప్రాంతంతోపాటు పెరుగులంకలో తువ్వమట్టి తవ్వకాలు జరుపుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. నదికి అతి సమీపంలో తవ్వకాలు జరపడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తున్నాయి. అంతేకాకుండా సుమారు ఐదు కిలోమీటర్ల మేర బాటలు వేసి కొబ్బరి తోటల్లో మట్టి తవ్వకాలు జరిపేందుకు రంగం సిద్ధం చేసుకుని నిబంధనలకు విరుద్ధంగా నదీతీరం వెంబడి తవ్వకాలు జరుపుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. హెడ్‌వర్క్స్ అనుమతులు లేకుండా నదీపాయకు రెండుచోట్ల అడ్డుకట్టలు వేసి మరీ తవ్వకాలు జరపడం విశేషం. ఇదంతా రెవెన్యూ, మైన్స్ అధికారులకు తెలిసినప్పటికీ ర్యాంపు వైపు కన్నెత్తి చూడని పరిస్థితి. నదీతీరం సీఆర్‌జెడ్ పరిధిలో ఉంటే తువ్వ మట్టి తవ్వకాలు ఎలా జరుపుతున్నారని మరి కొందరు ప్రశ్నిస్తున్నారు.

ర్యాంపు పరిశీలన...

మైన్స్ ఆర్ఐ వి.సుజాత తువ్వమట్టి ర్యాంపును శనివారం పరిశీలించారు. ఐదు కిలోమీటర్ల దూరంలో లంకలో ఉన్న ర్యాంపు వద్దకు ట్రాక్టర్‌పై వెళ్లి పరిశీలన చేశారు. ఈనెల 17వ తేదీ నుంచి 25 రోజులపాటు తువ్వమట్టి తవ్వకాలు జరిపేందుకు తాత్కాలిక అనుమతులు ఇచ్చామని చెప్పారు. అర హెక్టారు ప్రైవేటు భూమిలో 3 వేల క్యూబిక్ మీటర్ల మేర తవ్వకాలు జరిపేందుకు అనుమతులు ఉన్నాయని చెప్పారు. కాగా నదీతీర ప్రాంతంలో తవ్వకాలు జరుగుతున్నాయని వాటి మాటేమిటని ప్రశ్నించగా అది తమ పరిధిలోది కాదని ఇరిగేషన్ అధికారులు చూసుకోవాలని ఆమె తెలియజేశారు. అయితే అక్రమ తవ్వకాలపై సంబంధిత వ్యక్తులకు నోటీసులు అందిస్తామని హెడ్‌వర్క్స్ జేఈఈ మూర్తి తెలిపారు.



మానేపల్లి గ్రామ పరిధిలో కందాలపాలెం వద్ద బాటకు ఆకులు వేసిన దృశ్యం



ఉగాదికి పల్లెలు, పట్టణాలు ముస్తాబు

కరప, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): విశ్వావసు నామ తెలుగు సంవత్సరాదికి పల్లెలు, పట్టణాలు ముస్తాబయ్యాయి. ప్రజలు తమ ఇళ్లల్లో ఉగాది వేడుకను శోభాయమానంగా నిర్వహించుకోవడానికి అవసరమైన ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఉగాది రోజున షడ్రుచుల మేళవింపుతో చేసుకునే వేప పువ్వు పచ్చడికి విశిష్ట స్థానం ఉంది. రైతులు, యువకులు సమీప తోటలు, పొలాల గట్లకు వెళ్లి పచ్చడికి ప్రధానమైన వేపపువ్వును సేకరించారు. తెలుగు సంవత్సరానికి స్వాగతం పలుకుతూ గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. ఉగాది వేడుకలకు నగరాలు, పట్టణాలు, గ్రామాల్లోని ఆలయాలు ముస్తాబయ్యాయి. వేద పండితుల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణానికి ఏర్పాట్లు చేశారు. విశ్వావసు నామ సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పలుచోట్ల ఫ్లెక్సీలు వెలిశాయి.

సర్వేజనా సుఖినోభవంతు

మంచి చెడుల కలయికే విశ్వావసు నామ సంవత్సరం.... ఇదీ పంచాంగకర్తల మాట

రవి రాజైనందున...



కాలెపు భీమేశ్వరరావు సిద్ధాంతి,
ఈశ్వర పంచాంగకర్త, బండారులంక

విశ్వావసు నామ సంవత్సరానికి రవి రాజైనందున రాజకీయ కల్లోలాలు ఉంటాయి. చంద్రుడు మంత్రి అయినందున వర్షాలు, పంటలు బాగుంటాయి. సేనాధిపతి శని కావడం వల్ల ప్రజలు అనేక రకాలభయాందోళనలతో జీవించాల్సి వస్తుంది. దేవదాయ, ధర్మాదాయ శాఖ పనితీరు మెరుగుపడడంతో పాటు నూతన వైష్ణవ ఆలయాల నిర్మాణాలుజరుగుతాయి. వస్త్ర పరిశ్రమ నూతన ఫ్యాషన్ డిజైన్లతో అభివృద్ధి చెందుతుంది. చేనేత రంగం కూడా అభివృద్ధిలో పయనిస్తుంది. పంచాయతీరాజ్, పురపాలక, గృహ నిర్మాణశాఖలు ఎంతో పురోభివృద్ధిలో నడుస్తాయి. నూతన రహదారులు, వంతెనల నిర్మాణాలు చేపట్టడంతో పాటు ప్రభుత్వ గృహ నిర్మాణాలు వేగవంతమవుతాయి.

(అమలాపురం రూరల్, ఆంధ్రజ్యోతి)

వైజ్ఞానిక రంగంలో పురోగతి

ఉపద్రష్ట నాగాదిత్యన్, పంచాంగకర్త, అమలాపురం



పంచమాధిపతి గురుడు అయినందున వైజ్ఞానిక రంగంలో నూతన ప్రయోగాలు విజయవంతమవుతాయి. సినీ పరిశ్రమ, క్రీడా రంగం ఎంతో అభివృద్ధి చెందుతాయి. సప్తమంలో శని స్వక్షేత్ర స్థితిలో ఉండడంతో పోలీసు, రక్షణ శాఖలు ఎంతో మెరుగ్గా పని చేస్తాయి. దేశ సంరక్షణలో పటిష్టమైన నిర్ణయాలు తీసుకుంటారు. గురుడు అతి చరాగతి కలిగి ఉన్న తీరు 2020లో వచ్చిన కొవిడ్ ఉగ్ర రూపాన్ని మరోసారి చూపిస్తుంది. అది ఏ రకంగా వస్తుందో చెప్పలేం. ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. బంగారం, బ్యాంకింగ్ వ్యవస్థలు సక్రమంగా పనిచేయవు.

బిల్ కలెక్టర్లకి, రికార్డు అసిస్టెంట్లకు ఊరట

కార్పొరేషన్ (కాకినాడ), మార్చి 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని నగరపాలక సంస్థలు, మున్సిపాల్టీలు, నగర పంచాయతీల్లో పనిచేస్తున్న బిల్ కలెక్టర్లు, రికార్డు అసిస్టెంట్లు వున్నారు. సచివాలయ వ్యవస్థ వచ్చాక కొంతమంది సీనియర్లు ఉండాలన్న ఉద్దేశ్యంతో వారిని సచివాలయాల్లో అడ్మిన్ సెక్రటరీలుగా నియమించారు. అంతవరకు బాగానే ఉన్నా వారికి అసలు సమస్య అక్కడే వచ్చింది. ఎందుకంటే సచివాలయ వ్యవస్థలో పదోన్నతులపై ఎటువంటి దిశానిర్దేశం లేకుండా ఉండడంతో మున్సిపాల్టీ నుంచి వచ్చిన వారు ఆ చట్రంలో ఇరుక్కుపోయారు. ఇది గమనించిన వారంతా వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా 2023 అక్టోబరు 25న డీఎంఏకి వినతిపత్రం అందజేశారు. తమకు యథావిధిగా

పదోన్నతులపై ప్రభుత్వానికి సిఫారసు చేసిన డీఎంఏ

పదోన్నతి కల్పించాలని వేడుకున్నారు. సానుకూలంగా స్పందించిన డీఎంఏ ప్రభుత్వానికి సిఫారసు చేస్తూ ఈ నెల 25న లేఖ రాశారు. గతంలో వారికి పదోన్నతులకు ఏ విధమైన మార్గం ఉందో ఆ రకంగా... బిల్ కలెక్టర్లుగా పని చేస్తున్న వారికి జూనియర్ అసిస్టెంట్లుగాను, రికార్డు అసిస్టెంట్లుగాను అర్హతను బట్టి డిగ్రీ, బీకాం కోర్సు చేసిన వారికి సర్వీసు రూల్స్‌కి లోబడి అవకాశం కల్పించాలని ఆ లేఖలో కోరారు. దీనిపై రాష్ట్ర మున్సిపల్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, బిల్ కలెక్టర్లు, రికార్డు అసిస్టెంట్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


సూది రంధ్రంలో అతిసూక్ష్మంగా టీడీపీ సింబల్



కార్పొరేషన్(కాకినాడ), మార్చి 29 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాకినాడకు చెందిన సూక్ష్మ కళా ఖండాల నిపుణుడు ఆరిపాక రమేష్ బాబు సూది రంధ్రంలో ఇమిడేలా అతి సూక్ష్మ తెలుగుదేశం పార్టీ సింబల్‌ను 22క్యారెట్ బంగారంతో తయారుచేశారు. ఈ సింబల్‌ను సూర్యుడు, నాగలి, ఇల్లు మూడు విడి భాగాలుగా తయారుచేసి సూది రంధ్రంలో అమర్చారు. ఈ కళాఖండాన్ని రూపొందించడానికి నెల రోజులు సమయం పట్టిందని దీని బరువు సుమారు 30 మిల్లీగ్రాములు ఉండవచ్చన్నారు. ఈ కళాఖండాన్ని సీఎం చంద్రబాబు, పార్టీ నేతలకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడానికి తయారుచేశానన్నారు. మైక్రోస్కోప్‌లో మాత్రమే కనిపించే ఈ అద్భుత కళాఖండాన్ని సీఎం చంద్రబాబుకు బహూకరిస్తానని రమేష్ తెలిపారు.

భక్తవత్సల గోవిందా!

- వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తజనం
- స్వామివారి ఆదాయం రూ.40.64లక్షలు



ఆత్రేయపురం, మార్చి 29(ఆంధ్రజ్యోతి): వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం భక్తజనం పోటెత్తారు. వేకువజామునే స్వామివారికి సుప్రభాతసేవ, నీరాజన మంత్రపుష్పం, ఐశ్వర్యలక్ష్మి హోమం, బాలభోగం తదితర కార్యక్రమాలను నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలకరించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి తిరువీధుల్లో ఏడు ప్రదక్షిణలు నిర్వహించుకుని మొక్కులు తీర్చుకున్నారు. తులాభారాలు, కానుకలు సమర్పించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. అనంతరం రాత్రి వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. వివిధ సేవల ద్వారా స్వామి వారి ఒక్కరోజు ఆదాయం రూ.40.64 లక్షలు వచ్చినట్టు ఉప కమిషనరు తెలిపారు. హనుమాన్ జంక్షన్‌కు చెందిన అభయ ఆంజనేయ కోలాట నృత్త ప్రదర్శన ఆలరించింది.

మహిళకు గాయాలు

ఆలయం వద్ద దీపారాధన చేస్తుండగా ప్రమాదవశాత్తు ఒక భక్తురాలు గాయపడ్డారు. రాయవరం మండలం వెంటూరుకు చెందిన ఎం.పద్మ శనివారం స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చారు. ఆలయం ఎదురుగా దీపారాధన మండపం వద్ద ఆమె దీపారాధన చేస్తుండగా ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకుని చేతులు, కాళ్లు, శరీర భాగాలకు గాయాలయ్యాయి. అక్కడే ఉన్న 104 అంబులెన్స్ సిబ్బంది ఆమెను ఆలమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆలయ ఈవో, ఉపకమిషనరు సూర్యచక్రధరరావు ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దృష్టికి తీసుకుని వెళ్లారు.మెరుగైన వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. సూపరింటెండెంట్‌తో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.





కాకినాడలో వేప పువ్వు, మామిడాకులు కొనుగోలు చేస్తున్న ప్రజలు

కిటకిటలాడిన మార్కెట్లు

కాకినాడ, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): తెలుగు సంవత్సరాది ఉగాది సందర్భంగా కాకినాడ నగరంలోని మార్కెట్లు కిటకిటలాడాయి. వేప పువ్వు, పూజా సామగ్రి కొనుగోలుకు జనం భారీగా తరలివచ్చారు. పెద్ద మార్కెట్, చిన్న మార్కెట్, గాంధీనగర్, జగన్నాథపురం ప్రాంతాల్లో సందడి నెలకొంది. మరోవైపు నూకాలమ్మ తల్లి అమ్మవారి జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం రాత్రి టూటౌన్ నూకాలమ్మ గుడి, పెద్ద మార్కెట్ నూకాలమ్మ తల్లి, డెయిరీఫారమ్ నూకాలమ్మ తల్లి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్లు మిరిమిట్లు గొలిపే విద్యుత్ కాంతుల భారీ సెట్టింగ్‌లతో ఆలయాల వద్ద సందడి వాతావరణం నెలకొంది. భక్తులు బారులు తీరి అమ్మవార్లను దర్శించుకున్నారు.





పచ్చిమామిడి... కేరాఫ్ బెండపూడి

- ఇతర రాష్ట్రాల్లో భారీగా వినియోగం
- బెండపూడి నుంచి ఏటా వందల టన్నుల ఎగుమతులు

తొండంగి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తొండంగి మండలం బెండపూడి కేంద్రంగా పచ్చిమామిడి ఎగుమతులు ఊపందుకున్నాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల్లో పచ్చడి, చట్నీల్లో పచ్చిమామిడి కాయలను విరివిగా వినియోగిస్తారు. దీంతో బెండపూడి రైతులు కటక్, భువనేశ్వర్, కోల్‌కతా తదితర ప్రాంతలకు ఏటా వందల టన్నుల కాయలను ఎగుమతి చేస్తున్నారు. పరిసర గ్రామాల్లో పచ్చిగా వినియోగించేందుకు అనువైన తోతాపురి, విమాన పసందు, దేశవాళితో పాటు స్థానికంగా మరికొన్ని రకాలు అనువుగా ఉన్నాయి. ఈ ఏడాది చీడపీడల కారణంగా మామిడి ఉత్పత్తి గణనీయంగా తగ్గడంతో పాటు ధర క్రమేపీ దిగజారింది. దీంతో స్థానిక వ్యాపారులు, రైతులు గిట్టుబాటు ధర లభించక ఇబ్బందిపడుతున్నారు.

ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణకు పచ్చిమామిడిగా అమ్మకాలు

గాలి, వానల కారణంగా తీవ్రంగా నష్టపోతున్న మామిడి రైతులు పచ్చిమామిడి అమ్మకాలను ఆదాయ మార్గంగా ఎంచుకున్నారు. కాయలు పక్వానికి వచ్చే వరకు ఆగితే గాలి,వాన వల్ల మొత్తం కాయ రాలిపోయి తీవ్ర నష్టం మిగిలేది. దీని నుంచి బయటపడేందుకు ముందుగానే ఫిబ్రవరి నెల నుంచి కాయలను దింపి ఎగుమతి చేస్తున్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో కిలో రూ.75-80 ఉండగా నేడు అది 20 రూపాయలకు దిగజారింది. కాయల సైజు పెరగడంతో ఈధర కూడా కొంతలో కొంతమేలు చేసే అవకాశం ఉంది. స్థానికంగా మామిడి ఉత్పత్తులు చీడపీడలు కారణంగా తగ్గాయి. అయినప్పటికీ ఇతర ప్రాంతాల నుంచి కాయల ఎగుమతి ఎక్కువగా ఉండడంతో ధర పెరగలేదని స్థానికులు చెప్తున్నారు ఏప్రిల్ నెలాఖరు వరకు పచ్చికాయల ఎగుమతి జరగుతుంది. అప్పటికి తోటల్లో సగం కాయలను ఒబ్బిడి చేసుకుంటారు. మే నెలలో తుపాన్లు సంభవించినా రైతుల పెట్టుబడికి ఢోకా ఉండదు. పండ్ల వరకు ఉంచితే వచ్చే లాభం కంటే పచ్చిమామిడి అమ్మకాల వలన నష్టమే అయినప్పటికీ పూర్తిగా నష్టపోకుండా కొంత వెసులు బాటు ఉంటుందని రైతులు చెప్తున్నారు.



పచ్చిమామిడిని లారీలో ఎగుమతి చేస్తున్న దృశ్యం



ఉగాదికి ఇక్కడి నుంచే...

ఉగాది పచ్చడిలో వినియోగించేందుకు బెండపూడి నుంచి పచ్చిమామిడి వివిధ ప్రాంతాల్లోని మార్కెట్లకు చేరుతుంది. ఇక్కడి వ్యాపారులు, రైతులు కాకినాడ, రాజమహేంద్రవరం, పిఠాపురం, విశాఖపట్నం తదితర ప్రాంతాల్లోని దుకాణాలకు కాయలు సరఫరా చేస్తున్నారు. నాణ్యమైన కాయలు కావడంతో ఉగాది పచ్చడి తయారీలో వీటి వినియోగం ఎక్కువగానే ఉంటుంది.

డెల్టా కాలువలకు 10700 క్యూసెక్కుల విడుదల

ధవళేశ్వరం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ అవసరాల కోసం డెల్టా కాలువలకు 10,700క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.తూర్పుడెల్టాకు 3200క్యూసెక్కులు, మధ్యడెల్టాలు 2వేలు, పశ్చిమడెల్టాకు 5500 క్యూసెక్కులు విడుదల అవుతున్నాయి. గోదావరి నీటి లభ్యత 10,700క్యూసెక్కులుగా ఉంది. ధవళేశ్వరం వద్ద నీటి మట్టం 9.45 అడుగులుగానమోదయింది.

‘లోవ’లో హుండీలు లెక్కింపు

ఆలయానికి రూ.26.52లక్షల ఆదాయం

తుని రూరల్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధి పుణ్యక్షేత్రం లోవ దేవస్థానంలో హుండీల లెక్కింపు శనివారం నిర్వహించారు. 45రోజులకు సంబంధించి ఆలయ ప్రాంగణంలో గల హుండీలను తెరిచిలెక్కించగా ఆలయానికి రూ.26,52,515ఆదాయం సమకూరినట్టు ఈవో తెలిపారు. 270 గ్రాముల వెండి హుండీ ద్వారా ఆలయానికి సమకూరగా ఈ మొత్తాన్ని బ్యాంకులో జమ చేశారు. లెక్కింపులో ఆలయ సిబ్బంది పాల్గొనగా ప్రత్యేక అధికారిగా తంటికొండ గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణ అధికారి వి.సత్యనారాయణ, కరప గ్రూప్స్ కార్య నిర్వహణ అధికారి రవితేజ హాజరయ్యారు.

బాలబాలాజీ స్వామికి ప్రత్యేక పూజలు



మామిడికుదురు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం అప్పనపల్లి బాలబాలాజీ స్వామివారికి శనివారం పురస్కరించుకుని అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామునే సుప్రభాతసేవ నిర్వహించి ఘనంగా తొలిహారతి ఇచ్చారు. శనివారం దేవస్థానం భక్తుల కోలాహలంతో కళకళ్లాడింది. కొత్త పాత ఆలయాలు భక్తులతో కళకళ్లాడాయి. అర్చకులు స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి పూజలు చేశారు. స్వామివారిని శనివారం 2600మంది భక్తులు దర్శించుకున్నారని, 1200మంది భక్తులు నిత్యాన్నదాన పథకంలో భోజనాలు చేశారని, వివిధ ఆర్జిత సేవల ద్వారా శనివారం రూ.1,22,575 ఆదాయం సమకూరినట్టు ఆలయ సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణరాజు తెలిపారు. భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా ఏపీ, సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

మార్కెట్‌కు ఉగాది శోభ





కాకినాడలో మామిడి కాయలు విక్రయాలు

కాకినాడలో వేపపువ్వు విక్రయాలు

కడియం, కాకినాడ మార్చి 29(ఆంధ్రజ్యోతి): కడియపులంక అంతరాష్ట్ర పూలమార్కెట్‌కు ఉగాది సందర్భంగా శోభ సంతరించుకుంది. పూల కొనుగోలు దారులు, వ్యాపారులు, రైతులతో మార్కెట్ బిజీగా ఉంది. ప్రస్తుతం పూలమార్కెట్‌లో ధరలు ఇలా ఉన్నాయి.

ధరలిలా ఉన్నాయి..

మల్లెలు (కిలో)	రూ. 1,300-1,400
జాజులు (కిలో)	రూ.1,500
చామంతి (ఎల్లో)(కిలో)	రూ.200-280
నీలం చామంతి(కిలో)	రూ.250-270
వైట్ చామంతి (కిలో)	రూ.200-300
లిల్లీ(కిలో)	రూ.150
బంతి(కిలో)	రూ.40-60
డచ్ (20పువ్వులు)	రూ.80-100
కనకాంబరం (బారు)	రూ.130-150



కడియం పూల మార్కెట్

నూకాంబిక గవ్వ ఉత్సవం



చింతలూరు నూకాంబికా అమ్మవారి గవ్వ ఉత్సవం

ఆలమూరు, మార్చి 29(ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చింతలూరులో నూకాంబికా అమ్మవారి జాతర శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది. శనివారం ఉదయం గవ్వ ఉత్సవం వైభవంగా నిర్వహించారు. గోదావరి జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. జాతరలో గరగనృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. దీనితోపాటు పలు సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆలయ ఈవో వుండవల్లి వీర్రాజుచౌదరి, ఉత్సవ ప్రత్యేకాధికారి బాలాజీరామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. శనివారం తీర్థమహోత్సవానికి భక్తులకు తరలివచ్చారు. జాతర, తీర్థ మహోత్సవాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లను రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్.విద్యాసాగర్, ఎస్ఐ ఎం.అశోక్ పర్యవేక్షించారు.

ఆకట్టుకున్న గవ్వ ఉత్సవం: నూకాంబికా ఉత్సవాల్లో గవ్వ ఉత్సవానికి అధిక ప్రాధాన్యం ఉంది. శనివారం ఉదయం జరిగిన ఈ ఉత్సవంలో భక్తులు అమ్మవారికి భక్తులు కోడి, కోడిపిల్లలను అందించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. అంతకు ముందు ఆలయం తరుపున ఈవో వుండవల్లి వీర్రాజు గవ్వలో కోడిని అందించి ప్రారంభించారు. సినీనటుడు, రచయిత, మూకాభినయ కళాకారుడు పోలాప్రగడ జనార్దనరావు(జెన్నీ) శనివారం నూకాలమ్మను దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అమలాపురంలో జరుగుతున్న ఒక సినిమా షూటింగ్‌కు వచ్చిన ఆయన అమ్మమ్మ ఊరైన చింతలూరుకు వచ్చి నూకాంబికాను, ఉత్తర ముఖద్వారంలో ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా చిన్ననాటి సంగతులను ఆయన గుర్తుచేసుకున్నారు. గతంలో కంటే ఆలయం బాగా అభివృద్ధి చెందిందని, భక్తులు సహకారంతో మరింత అభివృద్ధి చెందుతుందని జెన్నీ అన్నారు.



అమ్మవారిని దర్శించుకున్న సినీనటుడు జెన్నీ

మందపల్లి శనేశ్వరస్వామి ఆదాయం రూ.4.07 లక్షలు

కొత్తపేట, మార్చి 29(ఆంధ్రజ్యోతి): మందపల్లి శనేశ్వర(మందేశ్వర) స్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. వేకువ జాము నుంచే సర్వదర్శనాలు, తైలాభిషేకాలకు బారులుదీరారు. భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుటుంబ సమేతంగా వచ్చి ప్రత్యేక పూజలు జరిపారు. ఆయనకు స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అందించారు. వివిధ సేవల ద్వారా స్వామికి రూ.4,07,672 ఆదాయం వచ్చినట్లు ఆలయ సహాయ కమీషనరు నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.

193 కిలోల గంజాయి పట్టివేత

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 29(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం సమీపంలో దివాన్‌చెరువు జీరో పాయింట్ వద్ద విశాఖపట్నం వైపు నుంచి విజయవాడ వైపు గంజాయితో వెళ్తున్న ఒక కారును బొమ్మూరు పోలీసులు పట్టుకున్నారు. న్యూఢిల్లీకి చెందిన మనోజ్‌కుమార్‌కు అదే ప్రాంతానికి చెందిన గౌరవ్, మనోల టయోట కరోలా కార్‌లో అనకాపల్లి నుంచి గంజాయిని ఢిల్లీకి తీసుకెళ్లి అప్పగించాలని సూచించడంతో మనోజ్ శనివారం కారులో గంజాయిని తరలిస్తుండగా పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుడు వద్ద రూ.9,69,300 విలువ చేసే 7 బస్తాల గంజాయి పట్టుకుని రూ.1100 నగదు, ఒక సెల్‌ఫోను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో చురుకుగా వ్యవహరించిన సీఐ పి.కాశీ విశ్వనాథ్ ఎస్ఐ సీహెచ్‌వీ రమేష్, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్స్‌ను పోలీస్ ఉన్నతాధికారులు అభినందించారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

జల్లెడ పట్టి.. జాడ కనిపెట్టి!


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ కృష్ణారావు, ఇతర అధికారులు

» ఆరుగురి విద్యార్థుల అదృశ్యం కేసును 24 గంటల్లోనే ఛేదించిన పోలీసులు
» కోనసీమ జిల్లా ఎస్పీ అభినందనలు

అమలాపురం/పి.గన్నవరం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి):డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం కండ్రిగపేటకు చెందిన ఆరుగురు విద్యార్థులు అదృశ్యమైన కేసును కొత్తపేట సబ్‌డివిజన్ పోలీసులు చాలెంజ్‌గా తీసుకుని ఫిర్యాదు చేసిన 24 గంటల్లోగానే చిన్నారులను గుర్తించి అందరి ప్రశంసలు పొందారు. ఈ కేసుకు సంబంధించి వివరాలను శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ బి.కృష్ణారావు మీడియాకు వివరించారు. కండ్రిగపేటకు చెందిన ఆరుగురు విద్యార్థులు మూడు వేర్వేరు ఉన్నత పాఠశాలల్లో చదువుతున్నారు. కొమరగిరి కరుణ (14) కండ్రిగపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి, కొమరగిరి మాధురి (12) రామచంద్రపురంలో ఏడో తరగతి, కొమరగిరి పృథ్వివర్మ (12) 6వ తరగతి, గంధం సత్యనారాయణ (13) 8వ తరగతి, మర్రి సంతోష్ (14) ఏడో తరగతి, కొమరగిరి పండు (12) 6వ తరగతి ఆలమూరు మండలం కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. వారు సరిగా చదవకపోవడం, పాఠశాలకు కూడా సక్రమంగా వెళ్లకపోవడంతో తల్లిదండ్రులు మందలించారు. దాంతో ఆరుగురు విద్యార్థులు ఈ నెల 24వ తేదీ రాత్రి 9 గంటల సమయంలో ఎవరికీ చెప్పకుండా వారి వారి ఇళ్ల నుంచి వెళ్లిపోయారు. ఆచూకీ కోసం అన్నిచోట్లా గాలించారు. ఎక్కడా కనిపించకపోవడంతో ఈనెల 28న మధ్యాహ్నం 2 గంటలకు ఆలమూరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా బాల బాలికల అదృశ్యంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎస్పీ కృష్ణారావు ప్రత్యేక దృష్టి సారించి కేసు దర్యాప్తునకు ప్రత్యేక బృందాలను నియమించారు. విజయవాడ, రాజమహేంద్రవరం, ఏలూరు, భీమవరం జిల్లాలకు ప్రత్యేక బృందాలను పంపించి రైల్వేస్టేషన్‌లు, బస్‌స్టేషన్లలో విచారణ చేశారు. డ్రోన్ కెమెరాలు వినియోగించారు. చివరకు వారు రావులపాలెం బస్టాండు నుంచి రాజోలు వైపు వెళ్తున్నట్టు సీసీ కెమెరాల్లో రికార్డు కావడంతో ఆ దిశగా పోలీసులు విచారణ వేగవంతం చేశారు. కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్ ఆధ్వర్యంలో రావులపాలెం, పి.గన్నవరం సీఐలు సీహెచ్ విద్యాసాగర్, రుద్రరాజు భీమరాజు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పి.గన్నవరం మండలంపై ప్రత్యేక దృష్టి సారించారు. చివరకు యర్రంశెట్టివారిపాలెంలో విద్యార్థుల జాడను గుర్తించి వారిని జిల్లా పోలీసు కార్యాలయానికి తీసుకువచ్చారు. కేసు నమోదైన 24 గంటల్లోగానే ఛేదించిన పోలీసు అధికారులతో పాటు ఆలమూరు, పి.గన్నవరం, అంబాజీపేట ఎస్‌ఐలు అశోక్, చిరంజీవి, రాజేష్‌లు, సిబ్బందిని ఎస్పీ, అదనపు ఎస్పీ ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించి అవార్డులు అందించారు. విద్యార్థులను అప్పగిస్తున్న సమయంలో తల్లిదండ్రులు డీఎస్పీ మురళీమోహన్ కాళ్లపై పడి పాదాభివందనం చేశారు. విద్యార్థుల అదృశ్యంపై సోషల్ మీడియాలో ప్రచారంతో పాటు సహకరించిన మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు.


పి.గన్నవరం ఎస్‌ఐ బి.శివకృష్ణకు ప్రశంసాపత్రాన్ని అందిస్తున్న ఎస్పీ

అధిక వడ్డీకి ఆశ పడినందుకు
రూ.30లక్షలు స్వాహా
పెట్టుబడి పెట్టిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్
పనిచేయని యాప్
చీటింగ్ కేసు నమోదు

అమలాపురం టౌన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): అధిక వడ్డీ వస్తుందని ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ గూగుల్ ప్లేస్టోర్‌లో యాప్‌ను డౌన్లోడ్ చేసుకుని నెలవారీ వడ్డీ వ్యాపారం రెండేళ్ల పాటు సాగించాడు. రూ.30లక్షలు పెట్టుబడి పెట్టిన తరువాత సదరు యాప్ పనిచేయకపోవడంతో లబోదిబోమంటూ శనివారం అమలాపురం పట్టణ పోలీసులను ఆశ్రయించారు. డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణ సీఐ పి.వీరబాబు ఈ కేసు వివరాలను వెల్లడించారు. స్థానిక ఎస్కే బీఆర్ కళాశాల రోడ్డులో ఉంటున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ భోజనపల్లి రాజగోపాల్ గూగుల్ ప్లేస్టోర్‌లో రెండేళ్ల క్రితం పాల్కన్ ఇన్‌వాయిస్ యాప్‌ను డౌన్లోడ్ చేసుకున్నాడు. అధిక వడ్డీ వస్తుందని తొలుత రూ.50వేలు పెట్టుబడి పెట్టాడు. నెలవారీ అసలు, వడ్డీ సమయానికి అందుతుండడంతో పెట్టుబడి మొత్తాన్ని నెల నెలా పెంచుకుంటూ వెళ్లాడు. క్రెడిట్ కార్డు వినియోగించి రూ.30లక్షలు పెట్టుబడి పెట్టాడు. మొన్నటి వరకు వడ్డీ, అసలు సక్రమంగా వచ్చేది. గత కొన్ని రోజులుగా సదరు యాప్ పనిచేయడం లేదు. దాంతో తాను మోసపోయినట్టు గుర్తించి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రాజగోపాల్ ఫిర్యాదు మేరకు చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ వీరబాబు తెలిపారు.

ANDHRA JYOTHI AJ CLASSIFIEDS
ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

FINANCE
గవర్నమెంట్ రిటైర్డ్ పెన్షనర్స్‌కు (కేంద్ర/రాష్ట్ర), ప్రభుత్వ ఉద్యోగస్తులకు (కేంద్ర / రాష్ట్ర) సులభ వాయిదాల పద్ధతిలో వెంటనే ఫైనాన్స్ చేయబడును. వెంకటేశ్వర ఫైనాన్స్. Govt. Reg.No.176/2019. Cell: 9550648668
AJD:207816

కావలెను
★ హన్మకొండ హాస్టల్‌లో వంట చేయుటకు భార్యాభర్తలు ఉన్న వారు కావలెను. ఉచిత వసతి+ భోజనం మరియు జీతం ఇవ్వబడును. సంప్రః 8074465703, 9849038142
AJW-15518

GODOWN FOR SALE
కాకినాడ 30 సెంట్లు (1457 చ॥గ॥)లో 8000 చ॥అ॥ మొత్తం లేదా విడిగా (4 365 చ॥గ॥లు) నెలకు 1,00,000 (లక్ష) పైగా అద్దెలు వచ్చే గొడౌన్ అమ్మకము లేదా అద్దెలీజుకు ఇవ్వబడును. సంప్రః 99493 43008
AJD-32

అమ్మకమునకు కలవు
100 గజాల ఇల్లు మరియు 200 చదరపు గజాల స్థలం జగన్నాథపురం అమ్మకమునకు కలదు. స్థలం గజం 16000/- సెల్: 9705843873
AJD:

TO-LET
Bank లకు, Corporate office లకు, Dental Hospital లకు అనువుగా ఉండే దానవాయిపేట 1st Floor సుమారు 1600 sft, పార్కింగ్‌తో అద్దెకు కలదు. Cell: 94908 11769
AJD:199643

WANTED
➡ ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు AGM - Accounts కావలెను. CA Qualified. Min 3 to 5 Years Experience. Contact : 9133399257. AJG-385

స్థలం అమ్మకం
ఎ.కొత్తపల్లి గ్రామం (శృంగవృక్షంరోడ్డు) రోడ్డుకు దగ్గరలో 4 1/2 సెంట్లు స్థలం అమ్మకంనకు కలదు సంప్ర: సెల్: 8143828663, 9402062062
AJD:

పిఠాపురంలో ఏం జరుగుతోంది?

● కాకినాడ జిల్లా ఎస్పీ సీరియస్ ● 'ఆంధ్రజ్యోతి' కథనంపై ఆరా

పిఠాపురం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): పిఠాపురంలో అసలు ఏం జరుగుతోంది. ఇన్ని సంఘటనలు జరుగుతున్నా పోలీసులు ఉదాశీనంగా ఎందుకు ఉంటున్నారు. కఠినంగా వ్యవహరించకపోవడానికి కారణాలు ఏమిటి... అంటూ కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ సీరియస్ అయ్యారు. పిఠాపురంలోని పోలీసు స్టేషన్లల్లో సెటిల్మెంట్లు జరుగుతుండడం, ప్రైవేటు వ్యక్తుల హవా పెరిగిపోవడం, పలు కేసుల్లో ఉన్న అనుమానితుడైన వ్యక్తిని రూరల్ ఎస్‌ఐ ఏకంగా 2 నెలలుగా తన జీపు ప్రైవేటు డ్రైవర్‌గా ఉంచుకున్నా ఉన్నతాధికారులు గుర్తించలేకపోవడం తదితర అంశాలతో పాటు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ 2 నెలల క్రితం బహిరంగ సభ వేదికగా చేసిన హెచ్చరికలను బేఖాతరు చేసేలా పిఠాపురం పోలీసుల వ్యవహార శైలి ఉండడాన్ని ప్రస్తావిస్తూ 'తీరు మారలేదు' శీర్షికన ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనంపై ఎస్పీ తీవ్రంగా స్పందించారు. పిఠాపురం సీఐ శ్రీనివాస్‌తో పాటు సర్కిల్‌లోని నలుగురు ఎస్‌ఐలను ఎస్పీ కార్యాలయానికి పిలిపించారు. ఆంధ్రజ్యోతిలో ప్రస్తావించిన అంశాలతో పాటు రూరల్ ఎస్‌ఐ, ప్రైవేటు డ్రైవర్ లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సంఘటన నాటి నుంచి జరిగిన పరిణామాలపై వారిని ప్రశ్నించారు. తీరు మార్చుకోవాలని, అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి బ్యాచ్ ఆగడాలపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఇకపై ఎటువంటి ఆరోపణలు వచ్చినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పత్రికల్లో వచ్చిన అన్ని అంశాలపై వివరణ ఇవ్వాలని సూచించారు. పోలీసుస్టేషన్ల వద్ద ప్రైవేటు వ్యక్తులు ఎందుకు ఉంటున్నారని, ఫిర్యాదుదారులతో వారు ఎందుకు మాట్లాడాల్సి వస్తోందని ప్రశ్నించినట్టు సమాచారం. మరోవైపు పిఠాపురం పట్టణం, రూరల్, గొల్లప్రోలు, కొత్తపల్లి పోలీసు స్టేషన్ల పనితీరుపై నిఘా వర్గాలు రంగంలోకి దిగాయి. స్టేషన్ల వద్ద ప్రస్తుతం ఉన్న పరిస్థితి, గతంలో జరిగిన వ్యవహారాలు, ప్రైవేటు వ్యక్తుల ప్రమేయం, పోలీసింగ్ ఎలా ఉంది తదితర వివరాలను సేకరిస్తున్నాయి.

పిఠాపురం రూరల్ ఎస్‌ఐ సస్పెన్షన్

పిఠాపురం రూరల్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ఏసీబీకి పట్టుబడిన కాకినాడ జిల్లా పిఠాపురం రూరల్ ఎస్‌ఐ ఎల్.గుణశేఖర్‌ను సస్పెండ్ చేస్తూ పోలీసు ఉన్నతాధికారులు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కాకినాడ జిల్లా పిఠాపురం మండలం పి.దొంతమూరు గ్రామానికి చెందిన కిల్లాడి దుర్గాప్రసాద్, సానబోయిన గంగరాజులను 2024 అక్టోబరులో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసు నుంచి తప్పించేందుకు ఎస్‌ఐ రూ.20వేలు లంచం డిమాండ్ చేశారు. ఈ లంచం తీసుకుంటుండగా ఈనెల 24వ తేదీ రాత్రి రూరల్ ఎస్‌ఐ గుణశేఖర్‌తో పాటు అతడు వినియోగించే పోలీసు జీపుపై ప్రవేటు డ్రైవర్‌గా పనిచేస్తున్న నల్లా శివను ఏసీబీ డీఎస్పీ కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో దాడి చేసి పట్టుకున్నారు. అప్పటి నుంచి ఎస్‌ఐ రిమాండ్‌లోనే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎస్‌ఐ గుణశేఖర్‌ను విధులు నుంచి సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.

సైనిక విన్యాసాలకు ఏర్పాట్ల పరిశీలన

సర్పవరం జంక్షన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): కాకినాడ సముద్ర తీరంలో ఏప్రిల్ 8-13 వరకు నిర్వహించనున్న టైగర్ ట్రయాంప్-25 సైనిక విన్యాసాల నిర్వహణ కోసం సూర్యారావుపేట సముద్ర తీరాన్ని శనివారం సైనిక అధికారులతో కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, డీపీవో రవికుమార్ పరిశీలించారు. డీఆర్వో మాట్లాడుతూ కాకినాడ రూరల్ మండలం సూర్యారావుపేట వాకలపూడి బీచ్‌లో నావెల్ ఎన్‌క్లేవ్ పరిధిలో భారత త్రివిధ దళాల విన్యాసాలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామన్నారు. భూమి, సముద్ర, ఆకాశంలో జరిగే విన్యాసాల్లో భాగంగా భూమిపై జరిగే విన్యాసాల కోసం అవసరమైన ఏర్పాట్లు, మెరుగైన శానిటేషన్ చేపట్టాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. విన్యాసాలు జరిగే సమయంలో మత్స్యకారులు ఎవరూ నిషేధిత ప్రాంతంలో వేటలు చేయకుండా మత్స్యశాఖ, పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. విన్యాసాల ఏర్పాట్లు, ప్రభుత్వ శాఖల నుంచి సహకారం, సైనిక విన్యాసాలపై సైనిక అధికారులతో చర్చించారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ, ఈవోపీఆర్‌డీ ఎంఎస్‌ఆర్ రామాంజనేయులు, గ్రామ కార్యదర్శి లక్ష్మీదేవి ఉన్నారు.


సూర్యారావుపేట సముద్రతీరంలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న డీఆర్వో, డీపీవో

క్షమాపణ చెప్పిన టీచర్
విద్యార్థిని సొమ్మసిల్లి పడిపోయిన ఘటనపై డీవైఈవో విచారణ

సామర్లకోట, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా సామర్లకోట జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థిని బి.మహేశ్వరి చేతులపై హిందీ టీచర్ భారతిలక్ష్మి తీవ్రంగా కర్రతో కొట్టడమే గాక ఆరుబయట ఎండలో మోకాలి కుర్చీ వేయించడంతో బాలిక సొమ్మసిల్లి పడిపోయిన ఘటనపై శనివారం ప్రధానోపాధ్యాయురాలు యూ.మీనామాధురి ఆధ్వర్యంలో డీవైఈవో ఎన్.వెంకటేశ్వరరావు విచారణ చేపట్టారు. విద్యార్థిని తల్లితండ్రులు, కౌన్సిలరు పిట్టా సత్యనారాయణ, సంఘటనకు బాధ్యులైన ఉపాధ్యాయురాలు భారతిలక్ష్మీ, ప్లస్‌టు ఉపాధ్యాయులు హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సంఘటనపై విచారం వ్యక్తం చేస్తున్నాను, మొదటి తప్పుగా భావించి క్షమించాలని తిరిగి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటానని హిందీ టీచర్ భారతిలక్ష్మీ పేర్కొనడంతో లిఖిత పూర్వక లేఖ తీసుకున్నారు. నివేదికలను తదుపరి చర్యల నిమిత్తం జిల్లా విద్యా శాఖాధికారికి అందజేయనున్నట్టు డీవైఈవో తెలిపారు.

ఆర్మీ రిక్రూట్‌మెంట్ సెలక్షన్ టెస్ట్‌కు దరఖాస్తు చేసుకోండి
కాకినాడ జిల్లా కలెక్టర్

కలెక్టరేట్ (కాకినాడ), మార్చి 29 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం ఆర్మీ రిక్రూట్‌మెంట్ ఆఫీస్‌చే అగ్ని పథ్ స్కీము ద్వారా 2025-26 సంవత్సరానికి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, పార్వతీపురం, మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, ఏలూరు, కాకినాడ, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన అవివాహిత పురుష అభ్యర్థుల కోసం నిర్వహిస్తున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ ఆన్‌లైన్ సెలక్షన్ టెస్ట్ కోసం జిల్లాలోని అర్హులైన అభ్యర్థులు www.joinindianarmy.nic.in వెబ్‌సైట్‌లో ఏప్రిల్ 10వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. పోస్టులకు సంబంధించిన వివరాలు, విద్య, వయస్సు, శారీరక, ఇతర అర్హతలను ఈ వెబ్ సైట్‌లో పొందవచ్చని పేర్కొన్నారు.

రాత్రి 11:42 గంటలకు..
కొంతమూరులో ఏం జరిగింది?

● పాస్టర్ ప్రవీణ్ మృతిపై దర్యాప్తు వేగవంతం
● విజయవాడలో 3 గంటలు ఎక్కడున్నారు..
● నలుగురితో ప్రత్యేక బృందం ఏర్పాటు
● వివరాలు వెల్లడించిన ఐజీ, ఎస్పీ


సమావేశంలో మాట్లాడుతున్న ఏలూరు రేంజ్ ఐజీ అశోక్‌కుమార్, తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహకిషోర్


పాస్టర్ ప్రవీణ్ (ఫైల్)

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 29(ఆంధ్రజ్యోతి): పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతిపై దర్యాప్తు వేగవంతం చేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ మండలం కొంతమూరు వద్ద ఈ నెల 24వ తేదీ రాత్రి 11:42 గంటలకు ఏం జరిగిందనే దానిపై ఆరా తీస్తున్నారు. 24న ఉదయం హైదరాబాద్ నుంచి బుల్లెట్‌పై బయలుదేరిన ప్రవీణ్ పగడాల కొంతమూరు రహదారిలో మరణించే వరకు ప్రతి మూమెంట్‌ను ట్రాక్ చేసే పనిలో పడ్డారు. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ కార్యాలయంలో శనివారం ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్, ఎస్పీ నరసింహకిశోర్ పాస్టర్ ప్రవీణ్ పగడాల పోస్టుమార్టం రిపోర్టులో ప్రాథమిక అంశాలను వెల్లడించారు. చాలా ముఖ్యమైన కేసుగా పరిగణనలోకి తీసుకుని జిల్లా ఎస్పీ నరసింహకిశోర్ నేతృత్వంలో కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్, నార్త్ జోన్ డీఎస్పీ శ్రీకాంత్, ఉమామహేశ్వరరావు, విజయ్‌కుమార్‌లతో ప్రత్యేక టీమ్‌ను నియమించారు. ప్రమాదానికి గురైన వాహనాన్ని ట్రాన్స్‌పోర్టు అధికారులు పరిశీలించి నివేదిక ఇచ్చారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కీసర- పొట్టిపాడు మధ్య విజయవాడలో ప్రవీణ్ 3 నుంచి 4 గంటల పాటు ఎక్కడ స్టే చేశారు.. అక్కడ ఎవరిని కలిశారు. ఎవరితో మాట్లాడారనేది తేలాల్సి ఉందన్నారు. విజయవాడలో సీసీ కెమెరాలన్నీ పరిశీలిస్తున్నామన్నారు. కొంతమూరులో సంఘటన జరిగిన సమయంలో ప్రవీణ్ బుల్లెట్‌ను దాటుకుని వెళ్లిన 4 కార్లను గుర్తించి వారిని కూడా విచారించామన్నారు. అన్ని కోణాల్లో కేసు దర్యాప్తు చేస్తున్నామని అధికారులు వెల్లడించారు.

టెంపుల్సే టార్గెట్...

» చెడు వ్యసనాలకు బానిసలై దొంగతనాల బాట పట్టిన ఇద్దరి అరెస్టు
» రూ.10లక్షల విలువైన వెండి ఆభరణాలు స్వాధీనం

అమలాపురం రూరల్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): రైస్ పుల్లింగ్‌తో చిన్నచిన్న మోసాలు చేస్తూ చెడు వ్యసనాలకు బానిసలై చివరకు ఆలయాలనే లక్ష్యంగా చేసుకుని దొంగతనాల బాట పట్టి వరుసగా నాలుగు చోరీలకు పాల్పడిన దొంగలు సీసీ కెమెరాలకు చిక్కారు. దర్యాప్తును వేగవంతం చేసిన అమలాపురం తాలూకా పోలీసులు ఇద్దరు దొంగలను అరెస్టు చేసి వారి నుంచి వెండి ఆభరణాలతో పాటు కొద్ది నగదు, మోటారు సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం తాలూకా పోలీసుస్టేషన్‌లో శనివారం డీఎస్పీ టీఎస్ఆర్కే ప్రసాద్ విలేకర్లకు వివరించారు. పాండిచ్చేరి యానాంకు చెందిన మల్లాడి కాసురాజు (39), పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామానికి చెందిన కొల్లాటి తిరుపతిరాజు (36) మొదట్లో రైస్ పుల్లింగ్‌పేరుతో కొందరిని మోసం చేశారు. చెడు వ్యవసనాలకు బానిసలైన వారిద్దరు జట్టుకట్టి అమలాపురంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకున్నారు. అక్కడి నుంచే సమీప ప్రాంతాల్లోని ఆలయాల వద్ద రెక్కీలు నిర్వహించి వరుసగా దొంగతనాలకు పాల్పడ్డారు. అల్లవరం మండలం సామంతకుర్రులోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ ఏడాది జనవరి 24న చొరబడి 4.800 కిలోల వెండి ఆభరణాలను అపహరించుకుపోయారు. అమలాపురం తాలూకా పోలీసుస్టేషన్ పరిధిలోని నవరప్పాంలెం గ్రామంలో శ్రీసత్యనారాయణస్వామి ఆలయంలో ఫిబ్రవరి 28న చోరీకి పాల్పడి 5.10 కిలోల వెండి ఆభరణాలను చోరీ చేశారు. కొమరగిరిపట్నం షిర్డిసాయిబాబా ఆలయం, ఉప్పలగుప్తం మండలం భీమనపల్లి శ్రీవిజయకనకదుర్గమ్మ ఆలయాల్లో హుండీల నుంచి నగదును అపహరించుకుపోయారు. దీంతో కోనసీమ జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాల మేరకు రూరల్ సీఐ డి.ప్రశాంత్‌కుమార్, ఎస్‌ఐ వై.శేఖర్‌బాబు, క్రైమ్ సిబ్బంది బృందంగా ఏర్పడి చోరీలకు పాల్పడ్డ కాసురాజు, తిరుపతిరాజులను శనివారం ఉదయం ముత్యాలపల్లి గ్రామంలో అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.10 లక్షల విలువైన పది కిలోల వెండిని, ఆభరణాలను, రూ.2500 నగదును, నేరాలకు చేయడానికి ఉపయోగించిన మోటారు సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్టు డీఎస్పీ వెల్లడించారు. చోరీలకు పాల్పడ్డ వారిని అమలాపురం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపరచగా రిమాండు విధించినట్టు తెలిపారు. కేసును ఛేదించిన పోలీసు అధికారులతో పాటు క్రైమ్ సిబ్బంది వి.సుబ్బారావు, సీహెచ్ ఏసుబాబు, బి.శివరామకృష్ణ, ఎం.ధర్మరాజు, నాగరాజులను ప్రత్యేకంగా అభినందించారు. పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ కృష్ణారావు రివార్డులు అందజేయనున్నట్టు డీఎస్పీ ప్రసాద్ తెలిపారు. అన్ని ఆలయాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత కమిటీసభ్యులకు సూచించారు.


అమలాపురం తాలూకా పోలీసుస్టేషన్‌లో వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ ప్రసాద్

సత్యదేవుని సన్నిధిలో
రూ.2.40 కోట్లతో టెన్‌సెల్ షెడ్డు

నిర్మాణానికి ముందుకొచ్చిన లారస్ ల్యాబ్ ఫార్మా సంస్థ
3 నెలల్లో పని పూర్తిచేస్తామని హామీ


ఆలయంలో లారస్ ల్యాబ్ సీఈవో సత్యనారాయణ, డైరక్టర్లకు వేదాశీర్వచనం

అన్నవరం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుని సన్నిధిలో భక్తుల సౌకర్యార్థం పశ్చిమ రాజగోపురం ఎదురుగా సత్యదేవ అతిథిగృహం తొలగించిన ప్రదేశంలో అత్యాధునిక సౌకర్యాలతో 170/100 అడుగులలో రూ.2.40 కోట్లతో టెన్‌సెల్ షెడ్డు నిర్మాణానికి ప్రముఖ ఫార్మాకంపెనీ లారస్ ల్యాబ్ సీఈవో సత్యనారాయణ చావా, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ వి.వి.రవికుమార్ ముందుకొచ్చారు. శనివారం కుటుంబసభ్యులతో వారు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ ఈవో వీర్ల సుబ్బారావు, చైర్మన్ రోహిత్ ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనాలు నిర్వహించగా ఈవో, చైర్మన్ స్వామివారి ప్రసాదం, మెమెంటో అందజేశారు. వచ్చేనెల 2వ తేదీన తమ ఇంజనీరింగ్ బృందం పరిశీలన చేస్తారని అనంతరం 3 నెలల్లో పని పూర్తిచేస్తామని హామీఇచ్చారు. పైన షెడ్, క్రింద ఫ్లోరింగ్, టిక్కెట్టు కౌంటర్లు, భక్తులు వేచిఉండేందుకు ఎయిర్‌పోర్టు చైర్స్, స్పైరో ఫ్యాన్‌లు అమర్చనున్నట్టు దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. 2003 నవంబరులో ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చినా కొన్ని సాంకేతిక కారణాలతో ఈ నిర్మాణం నిలిచిపోయింది. గతేడాది డిసెంబరులో ఈవో వీర్ల సుబ్బారావు, చైర్మన్ రోహిత్ మరోసారి వారిని సంప్రదించి పనులు ప్రారంభించాలని కోరడంతో అంగీకరించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు రామకృష్ణ, రాంబాబు, ఉదయ్‌కుమార్ తదితరులున్నారు.

భక్తుల కోసం నూతన కాటేజీ నిర్మాణం
పూర్తయిన టెండర్ల ప్రక్రియ

సత్యదేవుని సన్నిధికి విచ్చేసే భక్తులకు వసతి సౌకర్యం కల్పనకు నూతన సత్రం నిర్మాణానికి సన్నాహాలు చురుగ్గా జరుగుతున్నాయి. సీతారామసత్రం తొలగించి దానిలో ఒకబ్లాక్‌లో 105 గదులు నిర్మించాలని ఆలోచనతో రూ.8.81 కోట్ల అంచనాతో దేవస్థానం ఈ ప్రోక్యూర్‌మెంట్ టెండర్‌ను పిలిచారు. అయితే ఇటీవల దేవస్థానానికి విచ్చేసిన దేవదాయశాఖ సాంకేతిక సలహాదారు, చీఫ్‌ఇంజనీర్, ఇతర సాంకేతిక నిపుణులు సీతారామసత్రం పడగొట్టకుండా మరమ్మతులు చేపడితే సరిపోతుందని నివేదిక ఇవ్వడంతో అవే నిధులతో సత్యగిరి కొండపై విష్ణుసదన్ ఎదురుగా దేవదాయశాఖ కమిషనర్ అనుమతితో చేపట్టాలని నిర్ణయించారు. ఇటీవల తెరిచిన టెండర్లలో 11మంది పాల్గొనగా 19.80 శాతం లెస్‌కు శ్రీ డిడి కనస్ట్రక్షన్ కంపెనీ ఎల్ 1గా నిలిచినట్టు దేవస్థానం ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రామకృష్ణ తెలిపారు. ఈ సత్రం నిర్మాణం పూర్తయితే సత్యదేవుడి దర్శనానికి విచ్చేసే భక్తులకు వసతి కష్టాలు చాలావరకు గట్టెక్కనున్నాయి.

నేడు ఉగాది వేడుకలు

శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలకు సత్యదేవుని సన్నిధి ముస్తాబయింది. అనివేటి మండపంలోప్రత్యేక మండపం వేయించి వెండి సింహాసనంపై స్వామి,అమ్మవార్లను ఆశీనలు గావించి ప్రత్యేక పూజలు అనంతరం ఆదివారం ఉదయం 9గంటలకు పంచాంగశ్రవణం, ఉగాది పచ్చడి వితరణ నిర్వహిస్తారు. 11 గంటలకు కొండపై స్వామి,అమ్మవార్లను వెండిరథంపై ఊరేగిస్తారు. రాత్రి 7గంటలకు కొండ దిగువన వెండి గజవాహనంపై గ్రామసేవ నిర్వహిస్తారు.

లారీ ఢీకొని నలుగురికి గాయాలు


గాయపడిన యువకులు

కొవ్వూరు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): లారీ ఢీకొని నలుగురు గాయపడినట్టు కొవ్వూరు రూరల్ ఎస్‌ఐ కె.శ్రీహరిరావు తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా తాళ్ళపూడి మండలం అన్నదేవరపేటకు చెందిన చౌటిపల్లి నాగేంద్రబాబు, కామిశెట్టి గణేష్, పసుపులేటి మధుసూధనరావులు చినవాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లి తిరిగి బైక్‌పై ఇంటికి బయలుదేరారు. మండలంలోని కుమారదేవం చేరుకునేసరికి అతివేగంగా వచ్చిన లారీ రోడ్డు పక్కగా నిల్చున్న మారిశెట్టి సత్యనారాయణను ఢీకొని ఎడమపక్కగా వెళ్తున్న బైక్‌ను ఢీకొంది. ప్రమాదంలో కుమారదేవంనకు చెందిన మారిశెట్టి సత్యనారాయణ చేతికి గాయమై, బైక్ నడుపుతున్న కామిశెట్టి గణేష్‌కు కాలు విరిగింది. చౌటిపల్లి నాగేంద్రబాబు, పసుపులేటి మదుసూధనరావుకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నాగేంద్రబాబు అందించిన ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్‌పై కేసు నమోదుచేసినట్టు ఎస్‌ఐ శ్రీహరిరావు తెలిపారు.

గుర్తుతెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి

తొండంగి, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): బెండపూడి పోలవరం కాల్వ సమీపంలో జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్టు తొండంగి పోలీసులు తెలిపారు. తొండంగి మండలం పిఠ చిన్నయ్యపాలెంకి చెందిన గిడుతూరి కాశీ శివరామ కృష్ణ (36), ఆనూరు గ్రామానికి చెందిన ఇండుగపల్లి శ్రీను మోటార్ సైకిల్‌పై కత్తిపూడి వైపు నుంచి తుని వైపు వెళ్తున్నారు. వారిని వెనుక నుంచి గుర్తుతెలియని వాహనం ఢీ కొనడంతో వెనుక కూర్చున్న వారికి గాయాలయ్యాయి. శివరామకృష్ణ పరిస్థితి విషమంగా ఉండడంతో కాకినాడ తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. తొండంగి ఎస్‌ఐ జగన్మోహన్ కేసు నమోదు చేశారు.

విద్యుత్ బిల్లు చెల్లించకుండా మోసం
పోలీసులకు ఫిర్యాదు చేసిన విద్యుత్ శాఖ అధికారులు

అమలాపురం టౌన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పురపాలక సంఘానికి సమీపంలోని హోటల్ యజమాని విద్యుత్ వాడకం బిల్లు చెల్లించకుండా పాత బిల్లును చెల్లించినట్టు చూపించి మోసం చేయడంతో విద్యుత్‌శాఖ అధికారులు శనివారం అమలాపురం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రూ.1.84లక్షల మేర బిల్లు బకాయి ఉండగా శనివారం ఉదయం ఆ శాఖాధికారులు విద్యుత్ కనెక్షన్ తొలగించారు. అయితే సదరు హోటల్ యజమాని గతంలో చెల్లించిన బిల్లును చూపించి విద్యుత్ కనెక్షన్ పునరుద్ధరించుకున్నాడు. జమ అయిన సొమ్ములు లెక్క తేలకపోగా విచారణ చేసిన అధికారులు జరిగిన మోసాన్ని గుర్తించి హోటల్ యాజమాన్యంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఘనంగా ఉగాది వేడుకలు

మామిడికుదురు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ఉగాది వేడుకలను మామిడికుదురు దీప్తి స్కూలు, మొగలికుదురు శ్రీచైతన్య స్కూలులో శనివారం నిర్వహించారు. దీప్తి స్కూలులో విద్యార్థులు తెలుగుదనం ఉట్టిపడేలా సంప్రదాయ దుస్తులు ధరించి అలరించారు. శ్రీచైతన్య స్కూలులో జరిగిన వేడుకల్లో ప్రిన్సిపాల్ శుభాలక్ష్మిపాల్గొన్నారు.

పోతవరం పాఠశాలలో చిన్నారుల సభ

పి.గన్నవరం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): పోతవరం ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం కత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో విద్యార్థులతో చిన్నారుల సభ అనే వినూత్న కార్యక్రమం జరిగింది. విద్యార్థులు పలు విద్యాసంబంధమైన అంశాలతో పాటు, పాఠ్యాంశాలు, దేశభక్తి, అభ్యుదయ సామాజిక అంశాలు, ప్రదర్శనలు ఇచ్చారు.

సంక్షేమ బోర్డును ఏర్పాటుచేయాలి



ముమ్మిడివరంలో భవన నిర్మాణకార్మికులతో సమావేశమైన సీఐటీయూ నాయకులు

ముమ్మిడివరం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటుచేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జి.దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. ముమ్మిడివరం భవన నిర్మాణ కార్మికుల సంఘ సమావేశం యిళ్ల సత్యప్రసాద్ అధ్యక్షతన గొల్లలవీధి లోని యూనియన్ కార్యాలయంలో శనివారం జరిగింది. సమావేశానికి జిల్లా సీఐటీయూ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు సాధించేందుకు ఏప్రిల్ 24న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. విజయవాడలో భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర సదస్సులోని విషయాలను భవన నిర్మాణ కార్మికులకు ఆయన వివరించారు. సంక్షేమ బోర్డును నిలిపివేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులంతా ఏకతాటిపైకి వచ్చి సంక్షేమ బోర్డు సాధనకు పోరాటం సాగించాలన్నారు. సమావేశంలో శీలం వెంకట్రావు, రెడ్డి వలీబాబా, కముజు సత్తిబాబు, దొడ్డిపట్ల మాచరరావు, పేరూరి రామకృష్ణలతో పాటు పలువురు పాల్గొన్నారు.

24న ధర్నాలు విజయవంతం చేయండి

కాట్రేనికోన, మార్చి 29(ఆంధ్రజ్యోతి): పల్లంకుర్రు భవన నిర్మాణ కార్మికుల సమావేశం గంజా సత్తిబాబు అధ్యక్షతన శనివారం జరిగింది. ఏప్రిల్ 24న జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించాలని ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ పిలుపు ఇచ్చినట్టు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జి.దుర్గాప్రసాద్ అన్నారు. బిల్డింగ్ కార్మికులు వెల్ఫేర్ బోర్డు రద్దు రాజ్యాంగ విరుద్ధమన్నారు. కలెక్టర్ల కార్యాలయాల వద్ద ధర్నాను విజయవంతం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సెక్రటరీ వి.మోహనరావు, జాయింట్ సెక్రటరీ ఇసుకపట్ల ప్రసాద్, తెలగారెడ్డి సత్తిబాబు, అయితాబత్తుల రమేష్, రాయపురెడ్డి కృష్ణ, కడలి శ్రీనివాసరావు, విప్పర్తి రమేష్, వాకపల్లి వెంకటేశ్వరరావు, అర్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే చేనేతలకు మహర్దశ: ఎమ్మెల్యే



చేనేత కార్మికులకు సోలార్ యూనిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

ఉప్పలగుప్తం, మార్చి 29(ఆంధ్రజ్యోతి): టీడీపీ హయాంలోనే చేనేత పరిశ్రమ పురోభివృద్ధికి పథకాలు అమలు జరిగినట్టు అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. విలసవిల్లిలో శనివారం ఆయన 73మంది చేనేత కార్మికులకు సోలార్ లైటింగ్ యూనిట్లు పంపిణీ చేశారు. చేనేత సహకార సంఘ భవన నిర్మాణం త్వరలోనే జరుగుతుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామంలో మిగిలిన రహదారులను త్వరలోనే అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, టీడీపీ మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, గొలకోటి చిన్నా, ఎంపీటీసీ సలాది సురేఖావాణి, మాజీ సర్పంచ్ గుంటు ఫణిప్రసాద్, నందుల సత్తిరాజు, కాశిన సత్యనారాయణ, నాగిరెడ్డి సత్తిబాబు, బండారు సాయిబాబు, అత్తిలి రాము, అత్తిలి గోపి, చేనేత జిల్లా అధికారి కె.పెద్దిరాజు, సొసైటీ కార్యదర్శి కర్రెల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆక్వాజోన్ గ్రామసభ రసాభాస

అల్లవరం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): బోడసకుర్రు పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అధ్యక్షతన అధికారుల సమక్షంలో జరిగిన బోడసకుర్రు ఆక్వాజోన్ గ్రామసభ గ్రామస్థుల అభ్యంతరాలతో రసాభాసగా మారింది. ఇప్పటికే గ్రామంలో సారవంతమైన భూములు ఆక్వా ఉప్పునీటి చెరువుల వల్ల దెబ్బతిన్నాయని, తాగునీరు కలుషితమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్‌తో పాటు గ్రామస్థుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఈక్రాప్ పంట నమోదైన 55ఎకరాల వరి సేద్య భూమిలో ఆక్వా చెరువులు తవ్వవద్దని తీర్మానం చేశారు. ఈభూమి విషయమై ఆక్వారైతు అరవ చంటి, ఉపసర్పంచ్ అడపా వెంకటేశ్వరరావు (దత్తుడు) మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. ఎట్టి పరిస్థితుల్లోను ఆ భూములను అనుమతించవద్దంటూ గ్రామస్థులు అడ్డుతగిలారు. మత్స్యశాఖ అభివృద్ధి అధికారిణి అశ్వినీసత్య, పంచాయతీ కార్యదర్శి సింగంపల్లి దుర్గాశ్రీనివాస్, రోళ్ల శ్రీనివాస్, రొక్కాల నాగేశ్వరరావు, ముత్యాల బాబి, వీఆర్వోలు మాచిరాజు ఉలీస్, యు.చిట్టిబాబు పాల్గొన్నారు.

నేటి నుంచి కొండాలమ్మతల్లి జాతర మహోత్సవాలు

ముమ్మిడివరం, మార్చి 29(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం నగర పంచాయతీలోని శ్రీకొండాలమ్మతల్లి జాతరమహోత్సవాలు ఉగాది రోజు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. కోరిన వెంటనే కోర్కెలు తీర్చే తల్లిగా అమ్మవారిని ఈప్రాంతవాసులు కొలుస్తారు. జాతర మహోత్సవాలు 10రోజులు నిర్వహిస్తారు. ఆదివారం నుంచి జాతర మహోత్సవాలు ప్రారంభించి ఏప్రిల్ 8వరకు అమ్మవారికి కుంకుమ పూజలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 4న అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజ జరుగుతుంది. అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తారు. 8న గరగ పూజ, అమ్మవారిని గరగ నృత్యాలతో శక్తివేషాలు, బాణసంచాకాల్పులతో నగర పురవీధుల్లో ఊరేగిస్తారు. శ్రీలంకతల్లెమ్మ అమ్మవారికి, శ్రీ భాగిర్తమ్మవారికి చీర, సారె సమర్పిస్తారు. 10న అన్నసమారాధన నిర్వహిస్తారు.

ఎన్టీఆర్‌తోనే సంక్షేమ పథకాలకు శ్రీకారం

- ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు
- కోనసీమ జిల్లాలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు





ముమ్మిడివరంలో టీడీపీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం, రాజోలులో సీనియర్ టీడీపీ మహిళలను సన్మానించి చీరలు అందజేసిన సీనియర్ టీడీపీ నాయకురాలు కేతా వెంకటలక్ష్మి

అమలాపురం టౌన్/రూరల్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): దేశంలో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన ఘనత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీతోనే ప్రారంభమైందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. అమలాపురం హౌసింగ్ బోర్డు కాలనీలోని పార్టీ కార్యాలయం వద్ద జిల్లాశాఖ అధ్యక్షురాలు రెడ్డి అనంతలక్ష్మితో కలిసి టీడీపీ పతాకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. శనివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో టీడీపీ పతాకాలను ఆవిష్కరించడంతో పాటు ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబురాజు, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, మాజీ జడ్పీటీసీ అధికారి జయవెంకటలక్ష్మి, మల్లుల పోలయ్య, తిక్కిరెడ్డి నేతాజీ, మాకిరెడ్డి వీఎస్ఎస్ పూర్ణిమ, రాజులపూడి వెంకటేశ్వరరావు (భీముడు), బొర్రా ఈశ్వరరావు, మంథా ఫణి తదితరులు పాల్గొన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భాస్కర్ల రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక గడియారస్తంభం సెంటర్‌లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ఆనందరావు ప్రారంభించారు. అదేవిధంగా బండారులంక, కామనగరువు, పేరూరు, సాకుర్రు గున్నేపల్లి గ్రామాల్లో ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. ఆయాకార్యక్రమాల్లో శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్టీ చింతా శంకరమూర్తి, పిచ్చిక శ్యామ్, పెనుమాల సునీత, మాడా మాధవి, చింతపట్ల గంగాసత్యనారాయణ, కొల్లు అంబేడ్కర్, గోళ్ల మల్లేశ్వరరావు, రాజులపూడి మహేశ్వరరావు, కామన గంగాధరరావు, రాజులపూడి సత్యనారాయణ, బొంతు బాలరాజు, కాట్రు కృష్ణ, కామన రాజు, వేముల శ్రీనివాసగౌడ్‌పాల్గొన్నారు.

ముమ్మిడివరం, (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ సామాజిక సేవా దృక్పథంతో ఆవిర్భవించిన పార్టీ అని మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం ముమ్మిడివరం పార్టీ కార్యాలయం వద్ద పార్టీ పతాకాన్ని మాజీ ఎమ్మెల్యే చెల్లివివేకానంద ఆవిష్కరించి పార్టీ వ్యవస్థాప అధ్యక్షుడు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలవేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య భారీ కేక్‌ను కట్‌చేసి పంచారు. పార్టీ మండల అధ్యక్షుడు అర్థాని శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు సత్తి నూకరాజును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు గుత్తుల సాయి, దాట్ల పృథ్వీరాజ్, చెల్లి అశోక్, నాగిడి నాగేశ్వరరావు, గొలకోటి దొరబాబు, దొమ్మేటి రమణకుమార్, ములపర్తి బాలకృష్ణ, కడలి నాగు, అడబాల సతీష్‌కుమార్, దాట్ల బాబు, కట్టా సత్తిబాబు, సాగి సూరిబాబురాజు, గొల్లపల్లి ధర్మారావు, పి.రవివర్మ, పెద్దిరెడ్డి గోపాలకృష్ణ, చిక్కాల అంజిబాబు, యాళ్ల ఉదయ్, గొల్లపల్లి గోపి, పిల్లి నాగరాజు, చింతలపూడి కొండబాబు, కుంచే శ్రీను, దంగేటి శ్రీను, కాశి లాజర్, నిమ్మకాలయ విస్సు, జనిపల్లి సత్యనారాయణ, మెండి కమల, బొక్కా రుక్మిణి, కుడుపూడిమల్లేశ్వరి, గీసాల చంద్రరావు, రెడ్డి శ్రీను, మట్టా రాహుల్, మట్ట సత్తిబాబు, గోదశి గణేష్, పాయసం చిన్ని, జాగు సత్తిబాబు పాల్గొన్నారు.

అయినవిల్లి, (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు అయినవిల్లిలంక గ్రామంలో శనివారం జరిగాయి. పార్టీ ప్రధాన కార్యదర్శి మధుర రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు వస్కా శ్యామ్‌సుందర్, కుమ్మరి వెంకటరమణ, కోటిపల్లి ఓంసద్గురు ప్రసాద్, గెడ్డం రమేష్, పాము శ్రీనుబాబు, పొలమూరి శ్రీనివాస్, దాకారపు రవితేజ, జుత్తుక ప్రసాద్, తిరుకోటి శ్రీనివాస్, కొల్లాటి పండు, దాకారపు సత్యనారాయణ, బొంతు సుబ్బారావు, చిల్లే గోవిందు పాల్గొన్నారు.

మలికిపురం, (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా లక్కవరంలో టీడీపీ సీనియర్ నాయకుడు అద్దేపల్లి గిరిరాజు విగ్రహాన్ని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ శనివారం ఆవిష్కరించారు. ముందుగా మాజీ డిప్యూటీ స్పీకర్ ఏవీ.సూర్యనారాయణరాజు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి 5లక్షల సభ్యత్వాలు కలిగిన పార్టీగా తెలుగుదేశం పార్టీ దేశంలోనే బలంగా ఉందన్నారు. కార్యక్రమంలో రాజోలు ఎంపీపీ కేతా శ్రీను, మంగెన భూదేవి, గుబ్బల శ్రీనివాస్, అడబాల యుగంధర్, చాగంటి స్వామి, భూపతిరాజు సాయిబాబురాజు, దిరిశాల బాలాజీ, బోనం సాయిరామ్, కాకి లక్ష్మణ్, బందెల పద్మ, అడబాల రమాదేవి, కోట పుష్పకుమారి, ముదునూరి శ్రీనివాసరాజు, గెడ్డం సింహ, చేకూరి శ్రీనివాసరాజు, అనుచూరి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మలికిపురం సెంటర్‌లో పార్టీ మండల అధ్యక్షుడు అడబాల యుగంధర్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో రాపాక నవరత్నం, కాకి లక్ష్మణ్, గెడ్డం సింహ, చెల్లుబోయిన హెలీన, కాకి లక్ష్మీదేవి, బందెల పద్మ, మంగెన భూదేవి, కె.పుష్పకుమారి, అడబాల రమాదేవి, జంపన సత్యనారాయణరాజు, యెనుముల నాగు, చెల్లింగి సత్యనారాయణ, బొక్కా గోవిందు, ఎం.శ్రీనివాసరాజు, శేషారావు తదితరులు పాల్గొన్నారు. మలికిపురంలో 21 గ్రామాల్లో గ్రామశాఖల ఆధ్వర్యంలో పార్టీ పతాకాలను ఆవిష్కరించి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

మామిడికుదురు, (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మగటపల్లి, నగరం, మామిడికుదరు గ్రామాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. మామిడికుదురులో మండలశాఖ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ నామన రాంబాబు పాల్గొని కేక్ కట్‌చేసి అభిమానులకు పంచారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు భూపతిరాజు సాయిబాబురాజు, సూదా బాబ్జి, బోనం బాబు, ఈలి శ్రీనివాస్, దొంగ సత్తిబాబు, తులా శ్రీను, బొంతు భాస్కరరావు, చుట్టుగుళ్ల కిశోర్, జాలెం సుబ్బారావు, సాపే ఏకాదశి, కడలి నూకరాజు, ముఖర్రం హుస్సేన్, కొమ్ముల నందిబాబు, లంకే శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం, (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం మండల వ్యాప్తంగా వేడుకగా జరుపుకున్నారు. చల్లపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఎన్.చెల్లయ్యానాయుడు, బూసి బుజ్జిదొర, గొలకోటి చిన్నా, దంగేటి రవీంద్రనాథ్, పోలిశెట్టి శివాజీ, సుంకర రాంబాబు తదితరులు పాల్గొన్నారు. వానపల్లిపాలెంలో సర్పంచ్ నల్లా బాబండి, సన్నవిల్లిలో సర్పంచ్ చిక్కం జంగమయ్య, సరిపల్లిలో గెడ్డం సత్యనారాయణ, నంగవరంలో గుర్లింక చిన్నా, విలసవిల్లిలో నందుల సత్తిరాజు, గోపవరంలో పెమ్మిరెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాజోలు, (ఆంధ్రజ్యోతి): తెలుగు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన పార్టీ టీడీపీ అని ఎంపీపీ కేతా శ్రీను, డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ అన్నారు. రాజోలులో సంత మార్కెట్‌వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ ఆవిర్భావ వేడుకలను నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్‌కట్‌చేసి అందరికీ పంచారు. అనంతరం ఎంపీపీ శ్రీను, టీడీపీ సీనియర్ నాయకులు వంద మందికి దుశ్శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం తెలుగు మహిళా నాయకురాలు కేతా వెంకటలక్ష్మి, టీడీపీ మహిళా నాయకులు పందిమందిని సత్కరించి చీరలు అందజేశారు. తాటిపాక సెంటర్‌లో ఎంపీపీ కేతా శ్రీను ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీడీపీ జెండాను ఆయన ఆవిష్కరించారు. పొన్నమండలో డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ వేడుకలుఘనంగా నిర్వహించారు. అనంతరం టీడీపీ జెండాను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కమిటీల కోఆర్డినేటర్ చాగంటి స్వామి, బోళ్ల వెంకరమణ, కడలి వెంకటరమణారావు, షేక్ ఇస్మాయిల్, మటపర్తి లక్ష్మి, కాంద్రేగుల భవానీ, కసుకుర్తి త్రినాథస్వామి, శ్రీలక్ష్మి, కడలి కృష్ణ, మామిడిశెట్టి ఏసుబాబు, కోళ్ల త్రిమూర్తులు, కసుకుర్తి శ్రీనివాసరావు, జానకీరామయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబాజీపేట, (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ వేడుకలను వాడవాడలా శనివారం పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో పార్టీ స్థూపాల వద్ద పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం సెంటర్లో జరిగిన కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పుల్లేటికుర్రు ఎన్టీఆర్ యువసేన అధ్యక్షుడు వక్కలంక బుల్లియ్య ఆధ్వర్యంలో టీడీపీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బొంతు పెదబాబు, దాసరి వీరవెంకట సత్యనారాయణ, నాగాబత్తుల వెంకటసుబ్బారావు, అరిగెల బలరామమూర్తి, దంతులూరి శ్రీను రాజు, గుడాల ఫణి, దొమ్మేటి శ్యామ్, రామారావు, మంద రాజేష్, పెదపూడి శ్రీనివాసరావు, రవణం రాము, అధికారపు బాబ్జి, కమిడి అబ్బు, దువ్వూరి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

పి.గన్నవరం, (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు పలు గ్రామాల్లో శనివారం ఘనంగా జరిగాయి. లంకలగన్నవరంలో టీడీపీ గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్‌బాబు పార్టీ జెండాను ఆవిష్కరించారు. మొండెపులంకలో గ్రామశాఖ అధ్యక్షుడు ఆరుమిల్లి లాల్‌బాబు ఆధ్వర్యంలో స్థానిక సెంటర్‌లో టీడీపీ జెండాను ఆవిష్కరించారు. గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సంబరాలు చేసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీటీసీలు అవనిగడ్డ సత్తిబాబు, సిఖిలే శాంతకుమారి, ఆరుమిల్లి సాయిబాబు, కొపనాతి సీతారామస్వామి, గనిశెట్టి ఈశ్వర్, గుడాల వెంకటరమణ, లంకే చిరంజీవి, వేమన రామ కృష్ణ, లంకే భీమరాజు, రాపాక శ్రీను, యల్లమిల్లి నాగేంద్ర, పిల్లి స్వామి, వేమన గంగాధర్, మట్టపర్తి సత్తిపండు, పెదపూడిదుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

అంతర్వేది, (ఆంధ్రజ్యోతి): సఖినేటిపల్లి మండల టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామశాఖల అధ్యక్షతన అంతర్వేది దేవస్థానం, అంతర్వేది, కేశవదాసుపాలెం, మోరి, మోరిపోడు, వీవీమెరక, రామేశ్వరం, సఖినేటిపల్లిలంక, సఖినేటిపల్లి, గొంది గ్రామాల్లో ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించి కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచారు.మండల అధ్యక్షుడు ముప్పర్తి నాని, తాడి సత్యనారాయణ, కూటమి శ్రేణులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.






మలికిపురం: ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దేవ, మామిడికుదురు: కేక్ కట్ చేస్తున్న నామన రాంబాబు

సర్వేశ్వరశర్మకు ఉగాది పురస్కారం




అమలాపురం టౌన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): కోనసీమ సైన్స్ పరిషత్ అధ్యక్షుడు, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సీవీ సర్వేశ్వరశర్మకు ఉగాది పురస్కారం అందజేయనున్నట్టు శనివారం రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఫోన్ ద్వారా సమాచారం అందించింది. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం నిర్వహించే ఉగాది వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి ఉగాది పురస్కారాన్ని అందుకోనున్నట్టు సర్వేశ్వరశర్మ తెలిపారు. పురస్కారంతో పాటు నగదు బహుమతి, జ్ఞాపిక అందజేయనున్నట్టు తెలిపారు.

కొల్లూరికి రాష్ట్ర ప్రభుత్వ పురస్కారం



అమలాపురం టౌన్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ కవి, తెలుగు అధ్యాపకుడు డాక్టర్ ఎస్ఆర్ఎస్ కొల్లూరికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన ఉగాది పురస్కారానికి ఎంపిక చేసింది. ఆదివారం విజయవాడలోని శ్రీతుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చేతులమీదుగా కొల్లూరి పురస్కారాన్ని అందుకోనున్నారు. మూడున్నర దశాబ్దాలుగా కవిగా, రచయితగా, వక్తగా వ్యాఖ్యాతగా, పరిశోధకునిగా తెలుగు సాహితీ రంగంలో విశేష సేవలు అందించినందుకు ఉగాది పురస్కారానికి కొల్లూరిని ఎంపిక చేశారు.

నరసింహారావు దంపతులకు కళారత్న పురస్కారం



పి.గన్నవరం, మార్చి 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం రాజమహేంద్ర వరం జోన్ కమాండెంట్ డాక్టర్ కొండా నరసింహారావు, అలివేలు మంగాదేవి దంపతులకు శనివారం రాష్ట్ర ప్రభుత్వం కళారత్న (హంస) పురస్కారాన్ని ప్రకటించింది. సీఎం కార్యాలయం నుంచి సమాచారం అందినట్లు నరసింహరావు తెలిపారు. 20నిమిషాలు నిర్విరామంగా ఓంకార ప్రణవ నాదాన్ని ధ్వనిస్తూ శంఖాన్ని పూరించడంలో అనేక రికార్డులను ఆ దంపతులు స్వీకరించారు. ఆదివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే ఉగాది ఉత్సవాల్లో సీఎం చంద్రబాబు పురస్కారాన్ని అందిస్తారు.

నాగబాబుకు ఉగాది పురస్కారం



అంబాజీపేట, మార్చి 29(ఆంధ్రజ్యోతి): ప్రముఖ కళాకారుడు పసుపులేటి నాగబాబుకు రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారానికి జానపదం(గరగ నృత్యాలు) తరుపున ఎంపికయ్యారు. విజయవాడ శ్రీతుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం నిర్వహించే కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చేతులు మీదుగా పురస్కారాన్ని అవార్డు అందుకోనున్నారు. ముక్కామల గ్రామానికి చెందిన నాగబాబు కళాకారుల బృందం అనేక ప్రదర్శనలు చేసింది. 2023లో ఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఏపీ తరుపన పాల్గొన్న ఏకాదశ రుద్రుల ప్రభల థీమ్‌లో నాగబాబు గరగ బృందం పాల్గొంది. ఈఏడాది ఢిల్లీలో కర్తవ్యపథ్‌లో జరిగిన 76వ గణతంత్ర వేడుకల్లో ఏపీ తరుపున నిర్వహించిన ఏటికొప్పాక బొమ్మల ప్రదర్శనలో నాగబాబు కళాకారుల బృందం పాల్గొంది. ఇటీవల జరిగిన ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో జరిగిన మహాకుంభమేళాలలో పసుపులేటి నాగబాబు కళాకారుల గరగల బృందం పాల్గొని ప్రత్యేక ప్రదర్శనలు చేశారు.

న్యాయవిజ్ఞాన సదస్సు

ముమ్మిడివరం, మార్చి 29(ఆంధ్రజ్యోతి): 18ఏళ్ల పిల్లలపై జరిగే లైంగిక వేధింపులపై కఠిన శిక్షలు ఉంటాయని లీగల్ సర్వీసెస్ మండల కమిటీ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ రహ్మతుల్లా పేర్కొన్నారు. ముమ్మిడివరం జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొని పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. ప్రస్తుత టెక్నాలజీ యుగంలో చోటు చేసుకున్న పరిణామాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయిణి సీహెచ్ పరిమళ, ఎస్ఐ డి.జ్వాలా సాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిబద్ధతతో అందించిన సేవలే గుర్తింపు

ముమ్మిడివరం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): పదవీకాలంలో నిబద్ధతతో అందించిన సేవలే వారికి ప్రజల్లో గుర్తింపును తీసుకువస్తాయని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీంబాషా పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన కదం ఉమామహేశ్వరిని డీఈవో కార్యాలయ ఉద్యోగులు శనివారం ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఏడీ పి.నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సన్మాన వీడ్కోలు సభలో డీఈవో షేక్ సలీంబాషా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో చిలువూరి ఆర్జీవో మాధవి, డీఈవో కార్యాలయ ఏడీ నక్కా సురేష్, సమగ్రశిక్ష ఏపీవో ఎంఏకే భీమారావు, అకడమిక్ మోనటరింగ్ అధికారి జి.రాంబాబు, భవిత విద్య జిల్లా కోఆర్డినేటర్ ఎంవీవీ సత్యనారాయణ, సమగ్ర శిక్ష కార్యాలయ సూపరింటెండెంట్ ఎం.వెంకటేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ వరప్రసాద్, జిల్లా సైన్స్ అధికారి గిరిజాల వెంకటసత్యసుబ్రహ్మణ్యం, జిల్లా ట్రెజరీ అధికారి జి.రామనాథం, సమగ్ర శిక్ష ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్బరాజు, డీఈవో, సమగ్రశిక్ష కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కళారత్న పురస్కారానికి ప్రతాప్ ఎంపిక

అంతర్వేది, మార్చి 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అందించే కళారత్న (హంస) పురస్కారానికి జిల్లాకు చెందిన ప్రముఖ కవి, రచయిత డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఎంపికయ్యారు. ఏపీ భాషా సాంస్కృతికశాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు నుంచి సమాచారం అందుకున్నారు. ఆదివారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే ప్రభుత్వ ఉగాది వేడుకల్లో సీఎం చంద్రబాబు నుంచి ప్రతాప్ అవార్డు, రూ.50వేలు నగదు, హంస జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని అందుకుంటారని తెలిపారు. తెలుగుభాషాభివృద్ధికి, సాహిత్యానికి, తెలుగు కవిత్వానికి చేస్తున్న కృషికి ప్రతాప్‌ను కళారత్న పురస్కారానికి ఎంపిక చేశారు.

మావుళ్ళమ్మకు అమావాస్య పూజ



కాట్రేనికోన, మార్చి 29(ఆంధ్రజ్యోతి): కాట్రేనికోన గ్రామ దేవత మావుళ్ళమ్మ అమ్మవారికి నిమ్మకాయలు, పూల దండలతో శనివారం అమావాస్య పూజ నిర్వహించారు. ఆలయ అర్చకుడు ఆణివిళ్ళ ఫణికాంత్‌శాస్త్రి ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, సహస్ర కుంకుమార్చన జరిగింది. ఈపూజా కార్యక్రమంలో ఆణివిళ్ళ సాయిబాబా, శాంతాసుబ్బలక్ష్మి, గ్రంధి రాంప్రసాద్, పవన్‌కుమార్, శ్రీకాంత్‌శర్మ, సుధీర్‌శర్మ, బాపన్నశాస్త్రి, మంత్రిప్రగడ శ్రీనివాస్, సంసాని వరప్రసాద్, తాతపూడి గోపి, చెరుకు బాపిరాజు, గ్రంధి నారాయణమూర్తి, గ్రంధి బ్రహ్మాజీ, చెరుకు రామకృష్ణ, ఆణివిళ్ళ రామకృష్ణపరమహంస పాల్గొన్నారు. గ్రంధి నాగేశ్వరరావు, గ్రంధి నానాజీ, కుచ్చర్లపాటి సత్యనారాయణరాజు పులిహోర ప్రసాదం ఏర్పాటు చేశారు.

మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి

అయినవిల్లి, మార్చి 29(ఆంధ్రజ్యోతి): భక్తులకు మెరుగైన సౌకర్యాలు, సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. శనివారం విఘ్నేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేశారు. తొలుత ఎమ్మెల్యే గిడ్డికి అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ ముదునూరి సత్యనారాయణరాజు, సర్పంచ్ కాకర శ్రీనివాస్, మండల జనసేన అధ్యక్షుడు పోలిశెట్టి రాజేష్, మండల టీడీపీ అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాస్, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్యపరాజు సత్యనారాయణరాజు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి మద్దాల సుబ్బారావు, సలాది బుచ్చిరాజు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కాకర శ్రీనివాస్ పాల్గొన్నారు.

రీసర్వేతో భూసమస్యకు పరిష్కారం

కాట్రేనికోన, మార్చి 29(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపట్టిన రీసర్వేతో దశాబ్దాల భూసమస్యలకు పరిష్కారం లభిస్తుందని అమలాపురం ఆర్డీవో కె.మాధవి అన్నారు. శనివారం ఉప్పూడిలో సర్పంచ్ రంబాల రమేష్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఆవె మాట్లాడుతూ రైతుల తమ వద్ద ఉన్న డాక్యుమెంట్లతో పొలాల్లో దగ్గరుండి రీసర్వే చేయించుకోవాలన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు, డీసీ చైర్మన్ ఆకాశం శ్రీనివాస్, తహసీల్దార్ సునీల్‌కుమార్, డీటీ జగదీష్, ఎంపీటీసీ ర్యాలి వీరబాబు, నాయకులు దొరబాబు, ఏసుబాబు, రాజారావు పాల్గొన్నారు.

రాజేష్ అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

ఉప్పలగుప్తం, మార్చి 29(ఆంధ్రజ్యోతి): ఐటీడీపీ మండల కన్వీనర్ మదుర రాజేష్ విద్యుత్ షాక్‌తో శుక్రవారం మృతిచెందగా శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, వాణిజ్య విభాగం రాష్ట్రఉపాధ్యక్షుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ హాజరయ్యారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కూటమి నాయకులు అరిగెల నానాజీ, అల్లాడ స్వామినాయుడు, మెట్ల రమణబాబు, చెరుకూరి సాయిరామ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

మలికిపురం, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని రాజోలు దేవ వరప్రసాద్ అన్నారు. శనివారం విశ్వేశ్వరాయపురంలో ఆయన క్యాంపు కార్యాలయం వద్ద 9వ విడతగా 26మంది బాధిత కుటుంబాలకు రూ.28లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజోలు నియోజకవర్గంలో ఇప్పటి వరకు 147బాధిత కుటుంబాలకు సీఎం సహాయ నిధి కింద రూ.కోటి 67లక్షలు అందజేశామన్నారు. తానే సీఎంవో కార్యాలయానికి స్వయంగా వెళ్లి ఎక్కువ మొత్తంలో మంజూరయ్యేలా చూస్తున్నానన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

పోక్సో చట్టంపై అవగాహన

అంతర్వేది, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఉత్తర్వుల మేరకు రాజోలు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో సఖినేటిపల్లి మండల వెలుగు కార్యాలయం వద్ద ఏపీఎం అజయ్ అధ్యక్షతన శనివారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ సెక్సువల్ అఫెన్సెస్ యాక్టుపై మహిళలకు అవగాహన కల్పించారు. అనంతరం సఖినేటిపల్లి ఎస్ఐ కె.దుర్గాశ్రీనివాస్ మాట్లాడారు.

కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

మామిడికుదురు, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి పూర్వ వైభవం తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు కొండేటి చిట్టిబాబు పిలుపుఇచ్చారు. నగరంలో మండలశాఖ అధ్యక్షుడిగా ఎంపికైన వారికి నియామకపత్రాలను అందించారు. అప్పన శ్రీరామకృష్ణను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నియమించారు. పార్టీ నాయకులు కొత్తూరి శ్రీను, నీతిపూడి బాలసత్యనారాయణ, సరెళ్ల ప్రసన్నకుమార్, బొంతు రాజేంద్రప్రసాద్, కొండేటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉపాధి కల్పనకు ప్రభుత్వం కృషి

అంబాజీపేట, మార్చి 29(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తుందని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. ముక్కామలలో సర్పంచ్ బండారు వెంకటలక్ష్మి, ఆమె కుమార్డు బండారు మల్లి ఆధ్వర్యంలో పంచాయతీ నిధులతో నిర్మించి షాపింగ్ కాంప్లెక్స్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను సర్పంచ్, గ్రామస్థులు సత్కరించారు. పంచాయతీరాజ్ ప్రాజెక్టు డీఈఈఅన్యం రాంబాబు, నాయకులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, షైపాల తాతాజీ, కొర్లపాటి గోపి, మానేపల్లి శ్రీను, దువ్వూరి సోమయాజులు, నాగవరపు నాగరాజు, దొమ్మేటి సత్యమోహన్, ఉందుర్తి నాగబాబు, బండారు శ్రీదేవి పాల్గొన్నారు.

భీమనపల్లిలో విద్యార్థినుల అష్టావధానం

ఉప్పలగుప్తం, మార్చి 29(ఆంధ్రజ్యోతి): శ్రీవిశ్వావసు ఉగాది వేడుకల్లో భాగంగా శనివారం భీమనపల్లి శ్రీమతి శిరంగు రంగనాయకమ్మ జడ్పీ హైస్కూల్లో విద్యార్థినులు అష్టావధానం నిర్వహించారు. పి.శివనాగరాజు సంచాలకత్వంలో తొమ్మిదవ తరగతి విద్యార్థినులు అష్టావధానంలో పాల్గొన్నారు. అవధానిగా కసిరెడ్డి భవ్యశ్రీ వ్యవహరించగా గొలకోటి కృష్ణతేజ(దత్తపది), నల్లా కుసుమ(సమస్య), భోగిశెట్టి క్రాహితి(నిషాదాక్షరి), పత్తి సత్య (అంత్యాక్షరి), కాటంరెడ్డి లక్ష్మీకీర్తన(నాస్తికక్షరి), ప్రవీణ(వ్యస్తాక్షరి), విత్తనాల భార్గవి (పుష్ప గణనము), కుడుపూడి ఈషికస్వరూప (అప్రస్తుత ప్రసంగం)తో అందరినీ అలరించారు. హెచ్ఎం నూకల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పీఎంసీ చైర్మన్ గుర్లింక చిన్నా అరవ స్వామి నాయుడు, కామన మధు, కరాటం ప్రసాద్ పాల్గొన్నారు.

కావలెను

తాటిపాక శ్రీనివాస థియేటర్ నందు మేనేజర్‌గా పనిచేయుటకు చదువుకున్న వ్యక్తి కావలెను ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. వివరాలకు సం॥ప్ర॥ సెల్: 9989229272



మండపేట

• కొత్తపేట • మండపేట • రామచంద్రపురం

వెంకటరెడ్డికి నాటక కళా పరిషత్ సత్కారం

రావులపాలెం, మార్చి 29(ఆంధ్రజ్యోతి): రావులపాలానికి చెందిన సీఆర్సీ రూపశిల్పి విక్టరీ వెంకటరెడ్డికి ఆంధ్ర నాటక కళాపరిషత్ జీవిత సాఫల్య సాధన పురస్కారం వచ్చింది. దీంతో ఆయనను హైదరాబాద్‌లో సత్కరించారు. ఈ నెల 27 నుంచి 30 వరకూ ఆంధ్ర నాటక కళాపరిషత్ వార్షికోత్సవాలు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నారు.

మంత్రి ఆర్థికసాయం

కె.గంగవరం, మార్చి 29(ఆంధ్రజ్యోతి): కార్మికశాఖ మంత్రి సుభాష్ శనివారం శివల, కోట గ్రామాల్లో పర్యటించారు. శివల గ్రామంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్నారు. గ్రామానికి చెందిన ఒక మానసిక వికలాంగుడికి, పేకేరు గ్రామానికి చెందిన బత్తుల ఏడుకొండలకు ఆయన ఆర్థికసాయం చేశారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు



రామచంద్రపురంలో ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి సుభాష్

కె.గంగవరం, మార్చి 29(ఆంధ్రజ్యోతి): బడుగు, బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ అని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం శివల గ్రామంలో యర్రపోతవరం డీసీ అధ్యక్షుడు నిడదవోలు సుబ్రహ్మణ్యేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన టీడీపీ 43వ ఆవిర్భావ వేడుకల్లో మంత్రి పాల్గొని జెండా ఆవిష్కరించారు. పాణింగపల్లిలో పార్టీ మండల అధ్యక్షుడు మరివాడ చిన్నికృష్ణ ఎన్‌టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రవికుమార్, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ సలాది రమేష్, కొత్తపల్లి మురార్జి, బి.నాగేంద్ర తదితర నాయకులు పాల్గొన్నారు. యండగండిలో పార్టీ సీనియర్ నాయకుడు చుండ్రు వీవీఎస్ఎస్ చౌదరి, పామర్రులో మరివాడ సూరిబాబు, అముజూరు లో నీటి సంఘం అధ్యక్షుడు ఎనుముల గోపాలకృష్ణ, ఉప సర్పంచ్ ఈదల వాసు, గంగవరంలో నెక్కంటి బాలకృష్ణ, కోటిపల్లిలో వెంటూరు వీర్రాఘవులు చౌదరి, గొడవర్తి రామకృష్ణ, కుందూరులో జగతా రమణ, సురేష్, శివలలో యర్రపోతవరం డీసీ నిడదవోలు సుబ్రహ్మణ్యేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ వేడుకలు జరిపారు. శివలలో జరిగిన వేడుకల్లో మంత్రి సుభాష్ పాల్గొన్నారు.

టీడీపీకి కార్యకర్తలే బలం: మంత్రి సుభాష్

రామచంద్రపురం (ద్రాక్షారామ) (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం అని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలను పార్టీ కార్యాలయంతో పాటు పలు వార్డులో నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జెండా స్థూపాలను ఆవిష్కరించారు. పార్టీ కార్యాలయంలో కేకు కట్ చేసి వేడుకలు జరిపారు. ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. మంత్రి సుభాష్ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచం నలుమూలలా చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులను సత్కరించారు. లలితానగర్, 7వ వార్డు, అన్న క్యాంటీన్, చప్పిడి వారి సావరంతో పాటు, పలు వార్డులో టీడీపీ ఆవిర్భావ వేడుకలు జరిపారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ ఛైర్మన్ గరిగిపాటి సూర్యనారాయణమూర్తి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కడియాల రాఘవన్, టీడీపీ నాయకులు వాసంశెట్టి సత్యం, గుణ్ణం వినోద్‌కుమార్ తదితరులతో పాటు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మండపేట కరాచీ సెంటరులో ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు తదితరులు



రాయవరంలోని పసలపూడిలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

టీడీపీ ఫ్లెక్సీ, జెండాల చించివేతపై మంత్రి సుభాష్ ఆగ్రహం

రామచంద్రపురం(ద్రాక్షారామ): మంచి తనాన్ని చేతగానితనంగా భావించొద్దని మంత్రి సుభాష్ హెచ్చరించారు. 7వ వార్డులో తెలుగుదేశం ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న మంత్రి సుభాష్ పార్టీ ఫ్లెక్సీ, జెండాలు చించివేయడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. వీటిని చించివేసిన వారు ఎంతటి వారైనా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఇటువంటివి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ ఆవిర్భావంతో సామాన్యులకు రాజకీయ ప్రవేశం

ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు

మండపేట(ఆంధ్రజ్యోతి): సామాన్యులకు రాజకీయ ప్రవేశం కల్పించిన మహనీయుడు, పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు అని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పార్టీ కార్యాలయం, కరాచీ సెంటర్ వద్ద ఎన్‌టీఆర్ విగ్రహాలకు ఆయన నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని ఆయా వార్డుల్లో పార్టీ జెండాలను స్థానిక నేతలతో కలిసి ఎగురవేశారు. టీడీపీ ఆవిర్భావం సందర్భంగా ఆయా ప్రాంతాల్లో కేక్ కట్ చేయడంతో పాటు మిఠాయిలు పంచారు. కార్యక్రమం లో మండపేట మున్సిపల్ మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఉంగరాల రాంబాబు, పార్టీ నాయకులు, కార్య కర్తలు, వార్డు ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.



ఆత్రేయపురం మండలంలో ఆవిర్భావ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం



కపిలేశ్వరపురం మండలం అంగరలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

● మండపేట మండలంలో టీడీపీ ఆవిర్భావ వేడుకలను ఆయా ప్రాంతాల్లో శనివారం ఘనంగా జరిపారు. ద్వారపూడిలో టీడీపీ మండల అధ్యక్షుడు యరగతపు బాబ్జి సారధ్యంలో పార్టీ నేతలు ఎన్‌టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. కేశవరం, జెడ్.మేడ పాడు, ఇప్పనపాడు, తాపేశ్వరం, పాలతోడు, వెలగతోడు, మెర్నిపాడు, వై.సీతానగరం, ఏడిద, మారేడుబాక, అర్తమూరు తదితర గ్రామాల్లో టీడీపీ నాయకులు ఆవిర్భావ దినోత్సవాన్ని జరిపారు.

పలువురికి సత్కారం: మండపేట నియోజకవర్గానికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్తలు, నాయకులను ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు శనివారం పార్టీ కార్యాలయంలో సత్కరించారు. 1983లో పార్టీని స్థాపించినప్పటి నుంచి ఇప్పటి వరకు కొనసాగుతున్న వారిని సత్కరించారు.

ఆలమూరు(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆలమూరు మండలంలో ఆయా ప్రాంతాల్లో ఘనంగా జరిపారు. ఆలమూరుతోపాటు పెదపళ్ల, సందిపూడి, చింతలూరు, గుమ్మిలేరు, మోదుకూరు, నర్సిపూడి, పెనికేరు, జొన్నాడ, చొప్పెల్ల, మడికి తదితర గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో స్వీట్స్ పంపిణీ చేశారు.

ఎన్టీఆర్ చిరస్మరణీయుడు

మాజీ ఎమ్మెల్సీ వీవీవీ చౌదరి

రాయవరం(ఆంధ్రజ్యోతి): తెలుగువారి ఆత్మ గౌరవ నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించిన టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు చిరస్మరణీయుడని మాజీ ఎమ్మెల్సీ వీవీవీ చౌదరి(కూర్మాపురం అబ్బు) అన్నారు. శనివారం మండలంలోని కూర్మాపురంలో గ్రామంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన మాట్లాడారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన నివాళులర్పించారు. రాయవరంలో టీడీపీ నాయకుడు ఉండవిల్లి రాంబాబు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. మండలంలోని ఆయా గ్రామాల్లో టీడీపీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించగా పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో రామచంద్రపురం వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ నల్లమిల్లి సత్యనారాయణరెడ్డి, టీడీపీ అమలాపురం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు వైఆర్కే పరమహంస, రిమ్మలపూడి వేణుగోపాలదొర, కొవ్వూరి చంటిరెడ్డి, ఎంపీటీసీలు ఉండవిల్లి సుబ్బారాయుడు, వైట్ల సతీష్, చుండ్రు వీర్రాజు, పిల్లి గణేష్, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రావులపాలెం: గోపాలపురంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసిన దృశ్యం

కపిలేశ్వరపురం(ఆంధ్రజ్యోతి): తెలుగువారి ఆత్మగౌరవాన్ని నలుదిశలా చాటిచెప్పిన మహనీయుడు ఎన్.టి.రామారావు అని వక్తలన్నారు. శనివారం మండలంలోని అంగర, కాలేరు, కపిలేశ్వరపురం, వల్లూరు తదితర గ్రామాల్లో టీడీపీ ఆవిర్భావ వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల పార్టీ నాయకులు ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి పుత్సల శ్రీనివాస్, నామాల బొజ్జియ్య తదితరులతో పాటు అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



కొత్తపేటలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

ఆత్రేయపురం, (ఆంధ్రజ్యోతి): టీడీపీ ఆవిర్భావ వేడుకలు ఆయా ప్రాంతాల్లో ఘనంగా జరిపారు. ఆయా గ్రామాల్లోని టీడీపీ స్థూపాల వద్ద పార్టీ జెండాలను ఎగురవేసి వేడుకలు జరిపారు. దివంగత ఎన్టీఆర్ విగ్రహాలకు వారు వేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు ముదునూరి వెంకట్రాజు, కరుటూరి నరసింహారావు, ముళ్ళపూడి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట, (ఆంధ్రజ్యోతి): ఆత్మ గౌరవ నినాదంతో పుట్టి తెలుగు ప్రజల జీవితాలలో వెలుగులు నింపిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లో, వాడపాలెంసెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు టీడీపీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే భారీ కేక్‌కట్ చేసి ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. టీడీపీ పార్టీ ప్రజల కోసం ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడించారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మిభాస్కరరావు, బండారు వీరబాబు, త్సామా బాబు, చీకట్ల అబ్బు, పప్పుల కొత్తయ్య, ముద్రగడ సుబ్బారావు, విశ్వమారుతీప్రసాద్, బండారు బుల్లితాత, బీర ఇసాక్, ధర్నాల రామకృష్ణ, ముత్యాల బాబ్జి, బూసి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

రావులపాలెం, ఆంధ్రజ్యోతి): రావులపాలెం మండలంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ క్యాంపు పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. గోపాలపురంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ పార్టీ శ్రేణులతో కలిసి వేడుకలను నిర్వహించారు.

నేటి నుంచి పీఠంలో వసంత నవరాత్రి పూజలు

రాయవరం, మార్చి 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెదురుపాక విజయదుర్గా పీఠంలో ఈనెల 30 నుంచి వచ్చేనెల 7 వరకు వసంత నవరాత్రి పూజలు నిర్వహించనున్నట్లు పీఠం అడ్మినిస్ట్రేటర్ వీవీ బాపిరాజు తెలిపారు. శనివారం పీఠంలో ఆయన మాట్లాడుతూ చైత్రశుద్ధ పాడ్యమి నుంచి దశమి వరకు అమ్మవారికి వసంత నవరాత్రి పూజలు నిర్వహిస్తామన్నారు. ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక అర్చనలు, హారతులు, నీరాజన మంత్ర పుష్పాలు, మహా నివేదన జరుపుతామని తెలిపారు.

చెరువు ఆక్రమణలపై ఫిర్యాదు

మండపేట, మార్చి 29(ఆంధ్రజ్యోతి): ద్వారపూడి పరిధిలోని పంచాయతీ చెరువులు ఆక్రమణలతో కనుమరుగు అవుతున్నాయని వాటిని పరిరక్షించాలని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ టీ.మురళీకృష్ణ శనివారం మండల పరిపాలన అధికారి ప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామంలో సర్వే నెంబర్ 186-02లో వున్న సూర్యనారాయణ చెరువు 1.64 ఎకరాలు ఆక్రమణల్లో ఉందన్నారు. అలాగే సర్వే నెంబరు 06-02 లో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించగా మిగిలినది ఆక్రమణలకు గురైందన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాలంటూ ఆయన స్థానిక బీజేపీ నేతలతో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కె.సత్యనారాయణ, గొడవర్తి రామచంద్రరావు, పాలిక రమణ, మద్దుల సుబ్బారావు తదితరులు వున్నారు

నేటి నుంచి ద్రాక్షారామలో వసంత నవరాత్రులు

ద్రాక్షారామ, మార్చి 29(ఆంధ్రజ్యోతి): ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో నేటి నుంచి వసంత నవరాత్రులు ప్రారంభం కానున్నాయి. ఆదివారం ఉగాది ఉత్సవాల అనంతరం వసంత నవరాత్రి ఉత్సవాలు ప్రారంభిస్తారు. ఉదయం సుప్రభాతం అనంతరం ప్రాత:కాలార్చన, తదుపరి పంచాంగ పూజ నిర్వహిస్తారు. ఉదయం 9.10 గంటలకు ఉగాది పురస్కారాలు అంద చేస్తారు. సాయంత్రం 3.30 గంటలకు పంచాంగ శ్రవణం జరుగుతుంది. సాయంతం 6.30 గంటలకు మాణిక్యాంబ అమ్మవారికి విశేష సువర్ణ, రజిత పుష్పార్చన నిర్వహిస్తారు. రాత్రి 8 గంటలకు నీరాజన మంత్ర పుష్పాలు, చతుర్వేద స్వస్తి, ప్రసాద వితరణ జరుగుతుంది. తొమ్మిది రోజుల పాటు వసంత నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తామని ఆలయ సహాయ కమీషనరు అల్లు వెంకట దుర్గాభవానీ తెలిపారు.



శివలలో ముత్యాలమ్మవారిని దర్శించుకున్న మంత్రి సుభాష్

ఘనంగా అమ్మవారి మహోత్సవాలు

కె.గంగవరం, మార్చి 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని శివల గ్రామ దేవతలు ముత్యాలమ్మ, పోలేరమ్మ, కోట గ్రామ దేవత కోటమ్మవారి జాతర మహోత్సవాలు శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో అమ్మవారి ఆలయాలను విద్యుత్ దీపాలతోను, పూల మాలలతో ను అలంకరించారు. జాతరలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. శనివారం తీర్థ మహోత్సవాలు నిర్వహించారు. శనివారం మంత్రి సుభాష్ ఆయా గ్రామాల్లోని గ్రామ దేవతల ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

ఘనంగా జానకమ్మ, లలితా దుర్గమ్మ జాతర

రాయవరం, మార్చి 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెదురుపాక గ్రామస్థుల ఇలవేల్పు జానకమ్మ అమ్మవారి జాతర శనివారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ప్రతిరూపాలైన గరగలకు గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించగా భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఉగాది రోజున అమ్మవారి తీర్థం నిర్వహించనున్నట్లు నిర్వహకులు తెలిపారు. జాతర పురస్కరించుకుని ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

లలితా విజయదుర్గా అమ్మవారి జాతర: వెదురుపాక-నదురుబాద రోడ్డులో ఉన్న శ్రీలలితా విజయదుర్గా జాతర శనివారం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన నిర్వహించారు.

సీసీ రహదారుల నిర్మాణానికి భూమిపూజ

కె.గంగవరం, మార్చి 29 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని అముజూరు, పామర్రు గ్రామాల్లో మూడు సీసీ రోడ్ల నిర్మాణానికి రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ భూమి పూజ చేశారు. పామర్రు, అముజూరులోని ఎస్సీ కాలనీకి వెళ్లే రహదారితో పాటు, రజక కాలనీకి వెళ్లే రహదారికి రోడ్లు నిర్మించనున్నారు. ఆయా రోడ్ల నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పంపన నాగమణి, వైసీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పిల్లి సూర్యప్రకాష్, మాజీ ఎంపీపీ పి. శ్రీనివాసరావు, అముజూరు సర్పంచ్ ఎన్. కల్యాణి, పార్టీ నాయకులు పంపన సుబ్బారావు, ఎన్.శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక హోమం, పూజలు

మండపేట, మార్చి 29(ఆంధ్రజ్యోతి): తాపేశ్వరం అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో శనివారం షష్టగ్రహ కూటమి సందర్భంగా నవగ్రహ హోమం జరిపారు. యుఎస్‌లో స్థిరపడిన ఆలయ అర్చకులు శంకరమంచి సోదరులు నేతృత్వంలో లోక కల్యాణార్థం ఈ హోమం చేసినట్టు వారు తెలిపారు.. ఆలయ అర్చకులు శంకరమంచి సుబ్రహ్మణ్యశర్మ నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో అగస్త్యేశ్వరస్వామి ఆలయం పునఃరుద్ధరణను గ్రామానికి చెందిన సురుచి ఫుడ్స్ అధినేత పోలిశెట్టి మల్లిఖార్జునరావు (మల్లిబాబు) కుటుంబ సభ్యులు జ్ఞాపకార్థం ఆలయాన్ని తీర్చిదిద్దారు. ఆలయం పునఃప్రారంభం నేపథ్యంలో శనివారం స్వామివారికి పూజలు, అభిషేకాలు జరిపారు. ఆలయ శిఖర ప్రతిష్ఠ, బూరెలతో అభిషేకం చేశారు. ఆలయం వద్ద అన్నసమారాదన నిర్వహించారు. ఆదివారం ఆలయంలో అమ్మవారికి సహస్ర కుంకుమ కార్యక్రమాలును తెలిపారు. శిథిలావస్థకు చేరిన పురాతన ఆలయంను పునఃనిర్మాణం కోసం ఆర్థిక చేయూతనిచ్చిన మల్లిబాబును పలువురు అభినందించారు.



వాడపల్లి అధ్యయనోత్సవాల్లో భాగంగా గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

ముగిసిన ద్రవిడ వేద అధ్యయనోత్సవాలు

ఆత్రేయపురం, మార్చి 29(ఆంధ్రజ్యోతి): వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవాలకు ముందుగా నిర్వహించే ద్రవడ వేద అధ్యయనోత్సవాలు శనివారంతో ముగిశాయి. ఈ ఉత్సవాలను ఐదు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. శనివారం గోదావరి నదీజల సంగ్రహణం, విశేష అర్చన, ప్రబంధ పారాయణం, ద్రవిడ వేద పారాయణం జరిపారు. స్వర్ణశోభితుడైన శ్రీవారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కేరళ వాయిద్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. అనంతరం రాత్రి పల్లకి మహోత్సవం, శ్రీవారు గరుడ , సింహ, హంస వాహనాల సేవ, ఆళ్వార్ల గ్రామోత్సవం తిరువీధులలో మంగళ వాయిద్యాలతో ఘనంగా జరిపారు. ఆలయ ఉపకమీషనరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు ఏర్పాట్లు నిర్వహించారు.

వరప్రసాదు, రామకృష్ణలకు ఉగాది పురస్కారాలు

కొత్తపేట, మార్చి 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలివెలకు చెందిన గరగ నృత్య కళాకారుడు కొమరిపాటి ఏసువరప్రసాదు రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉగాది పురస్కారం కళారత్నకు ఎంపికయ్యారు. అలాగే మోడేకుర్రుకు చెందిన రిటైర్డ్ తెలుగు సంస్కృత మాస్టర్ కందుకూరి రామకృష్ణ సూర్యనారాయణ కళారత్న అవార్డుకు ఎంపికయ్యారు. ఉద్యోగ విరమణ చేసినప్పటికీ సంస్కృత కళాశాల నిర్వహిస్తూ పలు గ్రంథాలకు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం నిర్వహించే ఉగాది వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి ఉగాది పురస్కారాలను కొమరిపాటి, రామకృష్ణ అందుకుంటారు.

'మద్య నిషేధం అమలు ఎక్కడ'?

కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కామన



మండపేట, మార్చి 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో దశలవారీ మద్య నిషేదం అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పుడు 24 గంటలు మద్యం అందుబాటులో ఉంచిందని కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కామన ప్రభాకరరావు ఆరోపించారు. మండపేట పార్టీ కార్యాలయంలో ఆయన శనివారం విలేఖరులతో మాట్లాడుతూ నిబంధనలు తుంగలోకి తొక్కి మద్యం విక్రయాలు జరుగుతుంటే అదుపు చేయాల్సిన ఎక్సైజ్ పోలీసులు, మామూళ్లకు అలవాటుపడి వాటిని అదుపు చేయటంలో విఫలమయ్యారని ఆరోపించారు. మండపేట నియోజకవర్గంలో ఎక్కడ చూసినా బెల్టు దుకాణాల్లో మద్యం ఇబ్బుముబ్బడిగా మద్యం అమ్ముతున్నారన్నారు. కనీసం వాటి వైపు పోలీసులు, ఎక్సైజ్‌శాఖ కన్నెత్తి చూడటం లేదన్నారు. ప్రభుత్వ నిర్వాకం కారణంగా రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోందన్నారు. ఇప్పటికైనా బెల్టు దుకాణాలను అరికట్టాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

నిబంధనలను అనుసరించి రుణాలు మంజూరు చేయాలి

కె.గంగవరం, మార్చి 29(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ నిబంధనలు అనుసరించి గ్రామ సంఘాలు రుణాలు మంజూరు చేయాలని డీఆర్‌డీఏ పీడీ టి.సాయినాథ్ జయచంద్ర అన్నారు. శనివారం కె.గంగవరం మండల వెలుగు కార్యాలయంలో 2025-2026 ఆర్థిక ప్రణాళికల తయారీపై గ్రామ సంఘాలకు జరుగుతున్న శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన శిక్షణా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. జీవనోపాధి కోసం రుణాలు మంజూరు చేసే సమయంలో ధరకాస్తు దారులు ఏప ప్రాజెక్టులకు రుణం కోరుతున్నారు. ఎంత అవసరం వంటి విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ డైరెక్టర్ బి. శ్రీనివాసు, హెచ్‌డి ఏపియం విజయ, ఏపియం ఎన్. దుర్గమ్మ, బి. పద్మావతి, జి. దుర్గాప్రసాద్, జి. దుర్గాదేవి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు దుర్గాదేవి తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రం తనిఖీ

కపిలేశ్వరపురం, మార్చి 29(ఆంధ్ర జ్యోతి): కపిలేశ్వరపురంలో నిర్వహిస్తున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాన్ని శనివారం రామచంద్రపురం డీవైఈవో లక్ష్మణరావు తనిఖీ చేశారు. మొత్తం 68 మంది విద్యార్థులు ఈ పరీక్షా కేంద్రంలో వొకేషనల్ పరీక్ష రాస్తున్నారు. విద్యార్థుల వివరాలను ఆయన చీఫ్ సూపరింటెండెంట్ సూర్యనారాయణ, డీవో రాధాకృష్ణలను అడిగి తెలుసుకున్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

రామచంద్రపురం(ద్రాక్షారామ), మార్చి 29 (ఆంధ్రజ్యోతి): రామచంద్రపురం విఎస్ఎం కళాశాలలో శనివారం న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వి.నాగేశ్వరరావు నాయక్ మాట్లాడుతూ బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో డిఎస్‌పి బి.రఘువీర్, సీఐ ఎం.శంకరనారాయణలు మాట్లాడారు. కార్యక్రమంలో ఏజిపి ఎల్.కమల కుమారి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, కార్యదర్శి పలివెల సత్యనారాయణ, వాడ్రేవు సాయిప్రసాద్‌లు పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అలీ అన్సారీ, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ద్రాక్షారామలో : ద్రాక్షారామ చైతన్య పాఠశాలలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పోక్సో చట్టం వివరించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ ఎం.లక్ష్మణ్, మహిళా పోలీసులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ముందస్తు ఉగాది వేడుకలు

మండపేట, మార్చి 29(ఆంధ్రజ్యోతి): మండపేట పట్టణంలో వున్న సంఘం కాలనీ ఎంపీపీ పాఠశాలతో పాటు ఎంపీఎస్ పాఠశాలలో శనివారమే ముందస్తుగా ఉగాది వేడుకలను జరుపుకున్నారు. సంఘం పాఠశాల, ఎంపీఎస్.పాఠాశాలల్లో ఉగాది ప్రాధాన్యత వివరిస్తూ ముందస్తుగా ఉగాది పంచడిని తయారు చేసి పలువురికి అందించారు.

